నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం ఆగస్టు 27,2024 www.navatelangana.com

వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-చింతపల్లి

వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్ వాహనాల తనిఖీలో భాగంగా ఆయన మాట్లాడారు. మైనర్లు వాహనాలు నడపద్దని నూతన చట్టాలు వచ్చాయని, మైనర్లు బైక్ నడిపితే చట్టరీత్యా చర్య తీసుకుంటామని తల్లిదండ్రులకు సూచించారు. వాహనదారులు వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన పత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యపానం సేవించి వాహనాన్ని నడపద్దని నడిపితే తప్పనిసరిగా జైలుకు వెళ్తారని వారన్నారు. ఆయన వెంట సైదులు కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా రమేష్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా గద్దపాటి రమేష్ ను నియమిస్తూ నల్లగొండ ఎస్సీ సెల్ జిల్లా చైర్మెన్ బోడ స్వామి ఉత్తర్వులు జారీ చేయగా నియామక పత్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య గౌడ్, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్, జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి సట్టు సత్తయ్య, సిలువేరు గిరి బండా పురుషోత్తంరెడ్డి మేడి శ్రీను (ఎస్సీ సెల్ జిల్లా కోశాధికారి) పనసం వాసు, శీను ధనంజయ రమేష్ ఆంజనేయులు రామ నరసయ్య బత్తిని తిరుమలేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

చివరి సాగు ఎట్టా..?



చెట్లతో మూసుకుపోయిన కాలువ

పాలకులు ఎందరు మారినా పరిపాలన మారడం లేదు. ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వాలు ఓట్లు దండుకునే హామీలు ఇస్తున్నాయి తప్ప అమలు చేయడం లేదు. సాగర్ ఎడమకాలపై ఉన్న ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో నడవకపోవడం వల్ల పూర్తి ఆయకట్టు సాగవ్వడం లేదు.

- పూర్తిస్థాయిలో నడవని ఎత్తిపోతలు
- అస్తవ్యస్తంగా కాలువలు, తూములు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

నవతెలంగాణ-వేములపల్లి : మండల పరిధిలో సాగర్ ఎడమ కాలువ పై ఎల్ 12 నుండి ఎల్ 21, ఆర్ 6 లిఫ్టులు ఉన్నాయి. ఎత్తిపోతల పథకాల కింద సుమారు 20,000 ఎకరాలకు పైగా సాగు భూమి ఉంది. లిఫ్టుల నిర్వహణ లోపం వల్ల 30 శాతం పైగా భూములు సాగుకు నోచుకోవడం లేదు.10 ఏండ్ల క్రితం ప్రపంచ బ్యాంకు నిధులతో ఆధునీకరణ పనులు చేపట్టారు. 9 లిఫ్టులులెఫ్ట్ సైడ్, రైట్ సైడ్ ఒక లిఫ్టు ఏర్పాటు చేశారు. ఆధునీకరణ పనులు చేపట్టిన నాటి నుండి పూర్తిస్థాయిలో నడవకపోవడంతో చివరి భూములకు నీరు అందడం లేదు. లిఫ్ట్ ల నిర్వహణ ప్రభుత్వం చేపట్టకపోవడంతో ఎత్తిపోతల పథకాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ ఎత్తిపోతల పథకాలలో ఉన్న మోటార్లు పూర్తిస్థాయిలో నడవకపోవడం వల్ల చివరి భూములకు నీరు అందడం లేదు. రైతులు ఎకరాకు 500 నుండి 1000 రూపాయల వరకు వెచ్చించి లిఫ్ట్ లను నిర్వహిస్తున్నారు. ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని రైతులు చేసిన ఆందోళనలు ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

మురమ్మతుకు నోచుకుని మోటార్లు

మండల పరిధిలోని 10 లిఫ్టులు పూర్తిస్థాయిలో మోటార్లు నడవడం లేదు. పదేండ్ల క్రితం ఆధునీకరణలో ఏర్పాటుచేసిన



మోటర్లు తరచుగా సాంకేతిక సమస్యలతో నడవడం లేదు. ప్రతి ఎత్తిపోతల పథకంలో సగానికి పైగా మోటార్లు చెడిపోయినాయి. ఎల్14 ఎత్తిపోతల పథకంలో ఐదు మోటార్లు ఉండగా మూడు మోటార్లే పనిచేస్తున్నాయి. ఎల్ 15 లిఫ్టులో నాలుగు మోటర్లు ఉండగా రెండు మోటార్లే పనిచేస్తున్నాయి. ఇదే విధంగా అన్ని ఎత్తిపోతల పథకాలను సగానికి పైగా మరమ్మతులు నోచుకోక వృథాగా ఉన్నాయి. దీంతో చివరి భూములకు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు.

అస్తవ్యస్తంగా కాలువలు తూములు

మండలంలోని ఎత్తిపోతల పథకాల కాలువలు, తూములు చెట్లపొదలతో కూడుకుపోయాయి. కాలం కరుణించి సాగర కలువ రావడంతో వచ్చే నీరు కాలువ చివరి భూములకు చేరే అవకాశం లేకుండా పోయింది. సంబంధిత అధికారులు కాలువలను, తూములను, కంపచెట్లతో కూడుకుపోయిన వాటిని తొలగించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాలకులు ,అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తమ సొంత ఖర్చులతో కాలువ పూడికతీత మరమ్మత్తులు, కంపచెట్ల తొలగింపులు చేస్తున్నారు.

రైతులపై భారం పడుతున్న లెఫ్టుల నిర్వహణ

లిఫ్టులు నిర్వహణ చేపట్టడానికి ఆపరేటర్లు లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో లిఫ్టుల నిర్వహణ రైతులపై భారం పడుతుంది. సాగర్ ఎడమ కాలువ నిండా నీరు ప్రవహిస్తున్నప్పటికీ సమీప ప్రాంతాల భూములకు నిరందించే లిఫ్టులను ప్రభుత్వం విస్మరించడంతో రైతులపై భారం పడుతుంది. ఎకరాకు 500 నుండి 1000 రూపాయలు వెచ్చించి ఆపరేటర్లు ఏర్పాటు చేసుకొని ఎత్తిపోతల పథకాలలో మోటార్లను నడుపుతున్నారు. గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆపరేటర్లు లేకపోవడంతో లిఫ్టులు సరిగా నడవడం లేదు. ప్రభుత్వమే పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకుని నిర్వహించినట్లయితే వేల ఎకరాలు సాగులోకి వస్తాయని రైతులు అభిప్రాయం చేస్తున్నారు.

కాలువలు ,తూములు సరిగ్గా లేక చివరి భూములకు నీరు అందడం లేదు: పురాణపు సైదులు రావులపెంట

ఎత్తిపోతల పథకాల కాలువలు సరిగ్గా లేకపోవడంతో చివరి భూములకు నీరందడం లేదు. కాలువలు కంపచెట్లతో కూడుకొని పోయాయి. తూములు శిథిలమయినాయి. ప్రభుత్వమే లిఫ్టులు నిర్వహించినట్లయితే రైతులు లబ్ధి పొందుతారు. సాగర్ కాలువ నిండా నీరున్న చివరి భూములకు నీరు కరువైతుంది.

లిఫ్టులను ప్రభుత్వం నిర్వహించాలి
పాదూరి శశిధర్‌రెడ్డి, లిఫ్ట్ రైతుల రాష్ట్ర అధ్యక్షులు

సాగర్ ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిర్వహిస్తామన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో ఆధునీకరణ పనులు చేపట్టారు. కానీ ఆపరేటర్లను ఏర్పాటు చేయకపోవడం, ప్రభుత్వ నిర్వహణ లేకపోవడంతో ఎత్తిపోతల పథకాల ద్వారా సక్రమంగా రైతులకు నీరు అందడం లేదు. ప్రస్తుత పాలకులైన ఎత్తిపోతల పథకాలను స్వాధీనం చేసుకొవాలి. ఆపరేటర్లు ఏర్పాటు చేయాలి. రైతులపై భారం పడకుండా చూడాలి.

ప్రభుత్వానికి నివేదిక అందించాం
ఇరిగేషన్ ఈఈ సాయిరెడ్డి

ఎత్తిపోతల పథకాలలో ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి నివేదికను అందించాం. రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకునేందుకు మా వంతు కృషి చేస్తున్నాం. కాలువలు, తూములు పరిశీలించి చివరి భూములకు నీరుందించేందుకు చర్యలు తీసుకుంటాం.



రుణమాఫీ కోసం.. 29న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు

- రైతుబంధు అమలు చేసి రైతులను ఆదుకోవాలి
- విలేకరుల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఈనెల 29న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 42 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించారని, కానీ కేవలం 17 వేల కోట్లు మాత్రం మాఫీ చేశారని తెలిపారు 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. ముఖ్యంగా ఎన్పిఏ రైతులకు రుణమాఫీ కాలేదని వారందరికీ రుణమాఫీ చేయాలని కోరారు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు.సీజన్ ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పెట్టుబడి సహాయం అందించకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా అమలకు క్షేత్రస్థాయిలో అభిప్రాయాలను కూడా సేకరించారని తక్షణమే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలన్నారు. 29 జరిగే కలెక్టరేట్ ఎదుట ధర్నాకు జిల్లాలోని రుణమాఫీ కానీ రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయాలని కోరారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టులో నిండుగా నీళ్ళు ఉండడం వల్ల సాగుకు నీటి విడుదల చేయడంతో పాటు చెరువులు ,కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. కాల్వ చివరి భూములకు నిరందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు , ఆ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి,వినోద్ నాయక్, నాయకులు పాపా నాయక్, దయానంద్, ఎల్లయ్య, , రామారావు, చాంద్ పాషా, బాషా పాల్గొన్నారు.

రాచకాల్వ నీటి వృథాకు షట్టర్లు బిగింపు



నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన రాచకాల్వ మార్గమైన తుర్కపల్లి వద్ద హెడ్ వర్క్‌కు అమర్చిన షట్టర్లు పూర్తిగా శిథిలావస్థలోకి చేరి నీరు వృథాగా పోతుంది. స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రాజెక్టులోకి నీరు వచ్చే తుర్కపల్లి పల్లివాడ హెడ్ వర్క్‌ను ఆయన రైతులతో కలిసి ఇటీవల పరిశీలించారు. తక్షణమే తుర్కపల్లి వద్ద షట్టర్లను ఏర్పాటు చేసేందుకు అవసరమున్న నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ మేరకు వృథాగా పోతున్న నీటిని అరికట్టేందుకు రైతు సంఘం చామల వెంకటరమణారెడ్డి ముందుకు వచ్చి సంబంధిత అధికారుల సమక్షంలో రెండు రోజులుగా రైతులు అధికారులు కలిసి షట్టర్ల బిగింపు పనులను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ రాములు, రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణా రెడ్డి, గూని వెంకటయ్య, నిమ్మల కృష్ణమూర్తి, పడాల రమేష్,బంటు బీరప్ప, కడారి అంజయ్య, పెంబళ్ళ శ్రీను, కోక మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను రద్దుచేసి గీత వృత్తిని కాపాడాలి

- గీతా పని వారాల సంఘం రాష్ట్ర నాయకులు పబ్బు వీరస్వామి



నవతెలంగాణ-చండూరు

బెల్ట్ షాపులను రద్దుచేసి గీత వృత్తిని కాపాడాలి అని గీతా పని వారాల సంఘం రాష్ట్ర నాయకులు పబ్బు వీరస్వామి అన్నారు. చండూరు మండల గీతా పనివార్ల సంఘం కౌన్సిల్ సమావేశం స్థానిక (మాదగోని నరసింహ భవన్) మంగళవారం సిపిఐ ఆఫీసులో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలిని డిమాండ్ చేశారు.వృత్తిని నమ్ముకొని జీవనోపాధి చేస్తున్న గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్ల నుండి పడితే పాత పద్ధతితో మెడికల్ సర్టిఫికెట్ ద్వారానే పర్మినెంట్ ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన గీత కార్మికులకు వృత్తి పెన్షన్ మంజూరు చేయాలి అన్నారు. ఈ సమావేశంలో గీతా పనివారళ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్, మండల కార్యదర్శి గంటా నాగేష్,గండు కేశవులు,జోగు సురేందర్, కర్నాటి వెంకటేష్,కాటేపల్లి నరసింహ, పల్లె మల్లేష తదితరులు పాల్గొన్నారు.



డిండి ప్రాజెక్టు డీపీఆర్ కోసం.. సంతకాల సేకరణ

నవతెలంగాణ-నాంపల్లి

డిండి ఎత్తిపోతల పథకంలో మండలంలోని లక్ష్మణాపురం వద్ద నిర్మిస్తున్న కిష్టరాయన్ పల్లి ప్రాజెక్టుకు ప్రభుత్వం డిపిఆర్ ఆమోదం తెలిపి, పర్యావరణ అనుమతులు తీసుకోవాలని సోమవారం మండలంలోని పెద్దాపురం, కేతపల్లి గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రిజర్వాయర్లకు అధిక నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తిచేసి మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు తాగు, సాగు నీరు అందించి ఫ్లోరింగ్ సమస్య నుండి, కరువు కటకాల నుండి ప్రజలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ముల లక్ష్మయ్య, పల్లెటి వెంకటయ్య, రవి, దుర్గయ్య, యాదమ్మ, మల్లేష్ ,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

హన్యానాయక్‌కు యూనివర్సల్ ఐకాన్ అచీవర్ అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు ధీరావత్ హన్యానాయక్‌కు తాయ్‌లాండ్ దేశ పాల్‌నారుల అకాడమి యూనివర్సల్ ఐకాన్ అచీవర్ అవార్డును అందచేశారు. సామాజిక సేవ, కమ్యూనిటీ డెవలప్‌మెంట్స్, విద్య, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాల్లో ముందుండటం వల్ల హన్యానాయక్‌కు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా హన్యానాయక్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు లభించడం సంతోషంగా ఉందని, తనపై ఇంకా భాద్యత పెరిగిందని, పేద్ ప్రజలకు తన వంతుగా అనేక సేవలు చేస్తానని తెలిపారు. పాల్‌నారుల అకాడమికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుంది

- త్రిపురారం ఏఈ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

అనవసరపు ఖర్చులు మానుకొని కొంతలో కొంతైనా పేదలకు వెచ్చించి అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ త్రిపురారం ఏఈ రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఏరియాసుపత్రిలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. పేదలకు అన్నదానం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, ప్రతి ఒక్కరూ కూడా పేదలకు అన్నదానం చేయాలని కోరారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం కోఆర్డినేటర్ లయన్ మాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అల్పాహార వితరణ కార్యక్రమం సోమవారం 660 రోజున దాతలుగా త్రిపురారం ఏఈ రవీందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అదేవిధంగా మాశెట్టి కళావతి వర్థంతి సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ దివ్యాంగ, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వనిత డైమండ్ సభ్యులు కొల సైదులు, బీఎం.నాయుడు, మాశెట్టి అశోక్, సింగు రాంబాబు, శంకర్ నాయక్, ఐ టెక్నీషియన్ రమేష్, మాశెట్టి మౌనిక, ముత్తా మానస, శంకర్ రెడ్డి, సామ శ్రీనివాస, మధు గట్టు, వెంకటేశ్వర్లు వాలంటరీ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- బడ్జెట్లో 350 కోట్ల కేటాయింపు
- డాక్టర్ బెల్లయ్య నాయక్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వివిధ పథకాల కింద షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో 350 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం జిల్లాలో అమలు చేస్తున్న పథకాలపై గిరిజన సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో గిరిజనల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు,వారికి కల్పించాల్సిన సౌకర్యాల పై చర్చించే నిమిత్తం జిల్లాకు వచ్చినట్లు తెలిపారు.ఇదివరకే ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలో పర్యటించడమే కాకుండా ఐటీడీఏలలోసమావేశాలు సైతం ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని ,ఈనెల 30న హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో గిరిజన సంఘాల నాయకులతో చర్చించి వారి అభిప్రాయాన్ని తీసుకోనున్నామని, 31న గిరిజన ప్రజాప్రతినిధులతో సమీక్షించనున్నమని, సెప్టెంబర్ 4న కొత్త బడ్జెట్లో కేటాయించిన 350 కోట్ల రూపాయల నిధుల ప్రకారం ఎలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. అక్టోబర్ లో ఆర్థిక చేయూత, చిన్న మధ్య తరహా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రోత్సాహ పథకం, భూమి అభివృద్ధి పథకాల కింద లబ్ధిదారుల ఎంపికై నోటిఫికేషన్ జారీ చేస్తామని, మహిళలు, నిరుద్యోగ యువతీ యువకులు, చదువుకున్న వారికి ఈ పథకాల కింద లబ్ధిచేకూరుతుందని వెల్లడించారు. ప్రభుత్వం ట్రైకార్ కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు సహకారం అందించేందుకు తమ ప్రభుత్వం 426 కోట్లు మంజూరు చేయడమే కాకుండా, రూ. 410 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న యూనిట్లన్నింటిని మంజూరు చేస్తామని, అలాగే కొత్త బడ్జెట్ ప్రకారం ప్రతిపాదనలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గిరిజనులకు పోడు భూములపై ఆయన మాట్లాడుతూ చట్టప్రకారం దున్నుకొంటున్నవారికి భూములు ఇస్తామని, గతంలో ఇందిరాగాంధీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ఇవ్వడం జరిగిందని, వాటన్నింటికీ పూర్తిస్థాయి పట్టాలు, హక్కులు కల్పించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ ఇంచార్జ్ అధికారి, హౌసింగ్ పిడి రాజ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, ఆర్డీఓ రవి, డిఎస్పి శివరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని చిల్పకుంట్ల హరిజన కాలనీ అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ బత్తుల రేణుక మాట్లాడుతూ పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు అంగన్వాడి చిన్నారులచే గోపిక, శ్రీకృష్ణ వేషాధారణలు వేయించారు నాటి సంస్కృతికి సాంప్రదాయమైన నృత్యాలను ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి కృష్ణాష్టమి గురించి చిన్నారులకు వివరించారు వేషాధారణలో ఉన్న చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు పలువురుని అలంకరింప చేశాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా వెంకటమల్లమ్మ బాలింతలు చిన్నారులతల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-మునగాల



పరిసరాలను శుభ్రంగా వుంచుకొని ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ సూచించారు. సోమవారం నవతెలంగాణ తో మాట్లాడారు. ఇటీవల కాలంలో గ్రామాల్లోని ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని గుర్తుచేశారు. ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రతను పాటించాలని చెప్పారు. ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటినిల్వ తొట్లను తొలగించాలన్నారు.నివాసస్థలాల్లో పెంటదిబ్బలు, చెత్తాచెదారం లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అపరిశుభ్రంగా వున్న ప్రాంతాలు దోమలకు నిలయంగా మారుతాయని చెప్పారు. డ్రయినేజీలను శుభ్రం చేయించి దోమలమందులను స్ప్రే చేయించామన్నారు. విషజ్వరాల బారిన పడిన రోగులు ప్రభుత్వ వైద్యశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలి

- 29న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనమాట నిలబెట్టుకోవాలని రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక సిపిఐఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయాలన్నారు. రుణమాఫీ అమలు కోసం రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని, రూ.2 లక్షల పైనున్న మొత్తాన్ని చెల్లించకుండానే మాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40శాతం మందికే రుణమాఫీ చేశారని ఇంకా 60 శాతం మందికి మాఫీ కాలేదన్నారు హైడ్రా ఆధ్వర్యంలో హైదరాబాదులో అక్రమ కట్టడాలను కూల్చివేయడం మంచి పరిణామం అని వెంటనే రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కట్టడాలను కూల్చివేత అమలు చేయాలని పేర్కొన్నారు. 73వ షెడ్యూల్ పరిశ్రమల కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. 29 న పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు రుణమాఫీ కానీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మిసీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా రైతులందరికీ రుణమాఫీని అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-నూతనకల్



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫీని ఎటువంటి షరతులు లేకుండా రుణాలు తీసుకున్న రైతులందరికీ వెంటనే మాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సోమవారం మండల కేంద్రంలో తొట్ల మల్సూర్ స్మార క భవనంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బొజ్జ శీను అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను గందరగోళ పరిస్థితికి తెచ్చిందన్నారు. మంత్రులు ఇచ్చే ప్రకటనలో స్పష్టమైన వైఖరి లేదు అని విమర్శించారు. రాష్ట్రంలో 40శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందని అప్పు ఇచ్చినప్పుడు లేని షరతులు ఇప్పుడు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కారణాలతో తప్పించుకోవాలని చూస్తున్నదన్నారు. ఈనెల 29న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మండల నాయకులు అంజిపెల్లి లక్ష్మయ్య గాజుల జానయ్య గాజుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ మండల నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షునిగా జి.ఇమ్మానుయేల్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని క్రీస్తు ప్రేమ మందిరం చర్చిలో నిర్వహించిన సమావేశంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అధ్యక్షతనఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్ష కార్య దర్శులుగా జి ఇమ్మానుయేలు, జి రవినాయక్‌లను, మండల ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులుగా ఎస్ జీవరత్నం, డి. గోపాల్‌నాయక్, చీఫ్ అడ్వైజర్‌గా పేరాల రాజరత్నం, గౌరవ సలహాదారులుగా జెజె సామ్యూల్‌సన్, బోయాజ్‌నాయక్, లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్యామ్ దయాకర్, ఉపాధ్యక్షులుగా కిన్నెర ఇమ్మానుయేలు, సహాయకార్యదర్శిగా రవీందర్ నాయక్, కోశాధికారిగా ఏసురత్నం, మండల మీడియా కన్వీనర్‌గా మామిడి ఎలీషారాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వీరేష్, సైదానాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, మండలంలోని క్రైస్తవులకు ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలను అందజేయడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాక ఎవరైనా బిసిసి సర్టిఫికెట్ పొందడానికి సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆ విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి తప్పకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తమను నమ్మి పదవులు అప్పగించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకత్వానికి, క్రైస్తవ పాస్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు ప్రకాష్, జిల్లా ప్రధానకార్యదర్శి సైమన్, జిల్లా కోశాధికారి సామ్యూల్ కిరణ్, జిల్లా మీడియా కన్వీనర్ జెజె సామ్యూల్ సన్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జె డేవిడ్ రాజు, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోక ఏసురత్నం, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు సొలొమోను రాజు, చివ్వెంల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సాల్మన్ లింగానాయక్, ఆత్మకూర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కోట శ్యాంసన్, సూర్యాపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎజ్రా, మండల మీడియా కోకన్వీనర్ యిర్మీయా, మండల పాస్టర్లు, పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయమని సీఐ వై సురేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథ మికఆరోగ్య కేంద్రంలో మదర్‌థెరిస్సా 114వ జన్మదిన సందర్భంగా ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ మ దర్‌థెరిస్సా సోషల్ ఆర్గనైజేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్‌థెరిస్సా ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ దుర్గం ప్రభాకర్, ఎస్‌ఐ పెరిక రవీందర్, మండల వైద్యాధికారి స్రవంతి, సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ డా జాన్ మార్క్, రెవ బొక్క ఏలీయారాజు, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ ఇంజమూరి గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి రెవ ధరవత్‌లకునాయాక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు రెవ డా జలగం జేమ్స్, మండల పెలోషిప్ అధ్యక్షులు రెవ డా దేవతోటి జాన్ ప్రకాష్, నియోజకవర్గం గౌరవ సలహా దారులు రెవ బొక్క ఏలీయారాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, రెవ డా పంది మార్క్, పాస్టర్ కొండేటి లాజర్ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ఎక్కడో యుగో స్లేవియాలో పుట్టి కోల్‌కత్తా మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి మదర్‌థెరిస్సా అని గ్రంథాలయ చైర్మెన్ వట్టికూటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలపరిధిలోని గణపవరం గ్రామంలోని వరవర రంగ నాయక భాషా నిలయం గ్రంథాలయ ఆవరణలో మదర్‌థెరిస్సా జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇర్ల నర్సిరెడ్డి, పోశం కొండలు, బండి చిన్న కోటయ్య, కొండా నరసింహారావు, గూడెపు రామారావు, వెంకటాచారి, గడ్డం వెంకటేశ్వర్లు, జంగం తిరపయ్య,వాకా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలుమార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని 14 వ వార్డు చీపిరి కట్టల బజార్‌లో నెలకొన్న మురికి కాలువ సమస్యపై మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డికి గత మూడు నాలుగు నెలలుగా పలుమార్లు విన్నవించిన స్పందించడం లేదని కాలనీవాసులు అంటున్నారు. ఈ వీధిలో ఉపయోగానికి నోచుకోని సైడ్ కాలువ నిర్మించడం వల్ల ఇండ్లలో వాడుకున్న నీరు కాలువలోకి చేరి మురికి నీరు ఎటు వెళ్లకుండా దానిలోనే ఉండి గత మూడు నెలలుగా చెత్తాచెదారం పేరుకుపోయి కాలువ నుండి సిసి రోడ్డు మీదికి వచ్చి మొత్తం పాకురుగా మారిపోయి దుర్వాసన వస్తుందని, నెలలు తరబడి కాలువలో నీరు ఉండడం వల్ల దోమలు ఎక్కువగా వ్యాపించి విష జ్వరాలు వస్తున్నాయని కాలనీవాసులు అంటున్నారు. మున్సిపల్ లో పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని ఎక్కడ చూసినా పరిశుభ్రత లేదని, ఏమైనా ఇంటి పన్నుల వసూల్లో ఉన్నటువంటి ఆరాటం మున్సిపల్ అభివృద్ధిలో లేదని పట్టణ ప్రజలు అంటున్నారు. పలుమార్లు ఫోన్లో మా బాధలు విన్నవించిన ఒక్కసారి కూడా మున్సిపల్ కమిషనర్ గాని, మున్సిపల్ సిబ్బంది గానీ ఇటువైపు వచ్చి చూడలేదన్నారు. కనీసం మున్సిపల్ సిబ్బంది గానీ వాహనం గానీ ఇటువైపు వచ్చే ఊసే లేదంటున్నారు. ఒక్కసారి ఈ వీధిని సందర్శిస్తే మా పరిస్థితి ఏంటో అర్థం అవుతుంది అన్నారు. ఎలాగైనా మా వీధిని పరిశీలించి సమస్యలను పరిష్కారం అయ్యేటట్లు చూడాలని కమీషనర్ మరియు చైర్మన్ లను కోరారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ . ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు.బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు.మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవస రమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ సుస్మిత, సునిత, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సైదులు, హెూంగార్డ్ వెంకన్న కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్ష ,కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-పెన్‌పహాడ్





పీఆర్టీయూ మండల అధ్యక్షునిగా సంధ్యాల వినోద్, ప్రధానకార్యదర్శిగా నల్ల శ్రీనివాసులును ఎన్నుకున్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, మాజీ గౌరవ అధ్యక్షులు కందుకూరి శివశంకర్ ల సమక్షంలో సుంకర లింగమూర్తి, గుండేటి లక్ష్మణ్ రావులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా ఈ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అసోసియేట్ అధ్యక్షులుగా బైరెడ్డి భద్రారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా మొగిలి సావిత్రి, ఉపాధ్యక్షులుగా దార నాగయ్య, మహిళ కార్యదర్శిగా తస్నీరు ప్రమీల, కార్యదర్శిగా మన్నె రామిరెడ్డిలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నెమ్మని వెంకటేశ్వర్లు, అల్లాడి సత్యనారాయణ, గోదేశి దయాకర్, గోపగాని యాదగిరి, మామిడి వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శి రాచూరి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కోనుగంటి గవాస్కర్ రెడ్డి, శ్రీపాద ఉపేందర్, గునగంటి శ్రీనివాస్, వంగూరి యుగంధర్; మాజీ మండల అధ్యక్షులు నెమ్మని నాగేశ్వరావు, సీనియర్ సభ్యులు మహమ్మద్ జమాల్ షరీఫ్, యరగాని లింగయ్య, యర్రంశెట్టి ఉపేందర్, వీరబోయిన నాగయ్య, శ్రీకాంత్, రవి, అమరేందర్, యాదగిరి, జాన్, సక్రు, భిక్షం, త్రివేద, శోభన్, కృష్ణయ్య మహిళా ఉపాధ్యాయురాళ్లు నాగలక్ష్మి, మాధురి భవాని, వాణి, వనజ, సరిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణుని జీవితం మానవాళికి గొప్ప సందేశం

నవతెలంగాణ-సూర్యాపేట



శ్రీ కృష్ణుడు భోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు అన్నారు. శ్రీకృష్ణుని జన్మదినం కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం స్థానిక 45 వ వార్డు విద్యానగర్‌లోగల గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో వారు మాట్లాడారు. శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించి సందడి చేశారు.అనంతరం చిన్నారులు ఉట్టి కొట్టారు. పరుగుపందెంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ దంపతులు బహుమతులను అందించి ఆశీర్వదించి, స్వీట్లు, బిస్కట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ మల్లీశ్వరి, ఉమామహేశ్వరి, సంధ్య, నవనీత, జ్యోతి, దివ్య, ప్రమధుల, పద్మ కుక్కడపు భిక్షం, సందీప్, ఇస్మాయిల్, అనిల్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీలోని వీధిలో చిన్నారులు కృష్ణుడు గోపికల వేష ధారణలో సందడి చేశారు. అదే విధంగా సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి బింబించేలా ఉట్టికొట్టే కా ర్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణులు ఉట్టికొట్టే తీరు అందర్నీ అలరించింది. ఉట్టి కొట్టే కార్యక్రమంలో పిల్లా పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు చిన్ని కృష్ణుడి పాదాలను ఇళ్ళ ముందు వేసి ఇంట్లోకి ఆహ్వానిస్తూ భక్తిని చాటుకున్నారు. ఏ ఇంట్లో చూసినా చిన్నారి గోపికలు, మురళీధరులుగా కనిపిస్తున్న చిన్నారి కృష్ణులు, యశోద మాత వేషధారణలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ కనువిందు చేశాయి.

వీరవోలు సంజీవరెడ్డి 12వ వర్ధంతి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



స్వాతంత్ర సమరయోధుడు సీపీఐ(ఎం) నాయకులు బీరవోలు సంజీవరెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సోమవారం సూర్యాపేట మండల పరిధిలోని తన స్వగ్రామం సోలిపేట గ్రామంలో జరిగినది. ఈ సందర్భంగా స్తూపంవద్ద వారి కుమారులు మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, వీరారెడ్డి, సీపీఐ(ఎం) సూర్యాపేట మండల నాయకులు చెరుకు సత్యం, సీపీఐ(ఎం) రామచంద్రపురం నాయకులు జలగం సత్తయ్య, పొదిల అంజయ్య, కుంభం వెంకన్న, మరియు కాంగ్రెస్ నాయకులు రామసాని రమేష్ నాయుడు, మాలి అనంతరెడ్డి, గోగిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి మౌనం పాటించి వారికి జోహార్లు అర్పించారు.

ఘనంగా కృష్ణాష్టమివేడుకలు

నవతెలంగాణ-చండూరు



మండల పరిధిలోని శిరిదేపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద యువకులు చిన్నారులు ఊట్లు కొట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారెడ్డి శ్రీదేవి నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసి పోలు గీత వెంకట్ రెడ్డి, బొల్లం బిక్షమయ్య, బొల్లం సతయ్య, శ్యామ్ సుందర్, నాగరాజు, రాము, మహేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు..

చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేసిన చిన్నారులు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



సూర్యాపేట మండల పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం గ్రామంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదో అవతారం శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారి బాల బాలికలు గోపికలుగా చిన్న కృష్ణుడుగా వేషదారణలో దర్శనమిచ్చి కనువిందు చేశారు. పిల్లల సంప్రదాయ వేషదారణను పలువురు అభినం దించారు. మన సంస్కృతి, సంప్ర దా యాలను కాపాడుకుంటూ పిల్లలు నైతిక విలువలతో సమాజంలో రాణించాలని కొనియా డారు. పురాణాలలోని సంప్రదాయం, పండుగ రీతులు నేటి సమాజానికి ఆదర్శప్రాయం అవ్వాలని పేర్కొన్నారు. చిన్ని కృష్ణుని యొక్క లీలామృతాలు పసిపిల్లల హృదయాలలో చెరగని ముద్ర వేయాలని కోరారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సట్టు శ్రీనివాస్

నవతెలంగాణ-నేరేడుచర్ల



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నవతెలంగాణ రిపోర్టర్ సట్టు శ్రీనివాస్ నియమి తులైనట్లు సోమ వారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, జర్నలిస్టుల పిల్లలకుప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఉచిత విద్య అందించేలా చూడాలని, నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని, హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పటల్లో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న కాలంలో జర్నలిస్టుల సమస్యల పైన జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిటీ పిలుపు మేరకు పోరాడుతామన్నారు. తన నియా మకంపట్ల తోటి జర్నలిస్టులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం ఆగస్టు 27, 2024 www.navatelangana.com

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన పన్నాల నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న అతనికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సోమవారం బాధితునికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, ముద్దసాని జయసింహారెడ్డి, పబ్బు ఎల్లయ్య, జడిగే వెంకన్న, రాంబాబు, సత్యం పాల్గొన్నారు.



జిట్టా బాలకృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డిని మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, బూడిద భిక్షమయ్యగౌడ్ సోమవారం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ లో పరామర్శించారు. అనంతరం వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. బాలకృష్ణారెడ్డి కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పదవిని భర్తీ చేయాలి

• ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం డిమాండ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పదవిని భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు అన్నారు.ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్‌యాత్ర 4వ రోజు ఆదివారం రాత్రి ఆలేరుకు చేరుకుని బాలుర గిరిజన్ ఎస్టీ హాస్టల్‌లో సర్వే చేసి విద్యార్థుల యొక్క సమస్యలను తెలుసుకుని రాత్రి బస చేసింది.సోమవారం పట్టణంలోని చాకలి అయిలమ్మ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ బృందం పూలమాలలేసి నివాళులర్పించింది. అనంతరం ఎస్సీ బాలికల హాస్టల్‌లో సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హాస్టళ్లు,పాఠశాలలోని సమస్యల పరిష్కారం కోసం సమరభేరి సంఘర్షణ సైకిల్‌యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలేరులోని ఎస్సీ బాలికల హాస్టల్‌లోని భవనం శిథిలావస్థకు చేరిందని, పెచ్చులు ఊడిపడుతున్నాయని విద్యార్థులు భయాందోళనలో ఉంటున్నారన్నారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాస్టల్‌ను సందర్శించి నూతన భవనానికి నిధులు కేటాయించాలని కోరారు. ఎస్టీ హాస్టల్‌లో స్నానపుగదులు లేవని, మరుగుదొడ్ల కు డోర్లు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు.దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ బృందానికి డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చెన్న రాజేష్,బోనగిరి గణేష్ పట్టు పంచెలు బహుమతిగా అందించారు. ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి మంగ అరవింద్ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా ఉపాధయక్షులు కాసుల నరేష్,వేముల నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, నాగేందర్, ఆలేరు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష సహాయ కార్యదర్శి కందుల నాగరాజు, కంతి విక్రమ్, కాముని ప్రణయ్, సాయిని కళ్యాణ్, చింతకింది మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.





మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గుండాల

మండలంలోని తుర్కల షాపురం గ్రామానికి చెందిన ఉప్పుల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరా మర్శించారు.ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేం దర్‌రెడ్డి సహకారంతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకటేష్, నాయకులు పురుగుల మచ్చగిరి,కునగళ్ల గణేష్,వెల్మినేటి నాగరాజు, కారుపోతుల సాయికుమార్‌గౌడ్,కునగళ్ల నర్సయ్య,పురుగుల అశోక్,వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు వ్యాప్తంగా త్వరలో రైతు ఉద్యమ కార్యాచరణ



• మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట

ప్రజలు, రైతులు అనుకున్నదొక్కటి అయ్యిందొక్కటి కావడంతో 8 నెలల్లోనే కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఈసడించుకుంటున్నారని, రాజ పేట మండలానికి కాలువల ద్వారా చెరువులను, సాగునీటిని రప్పించే అవగాహన లేని నాయకులు ఆలేరులో ఉన్నారని అవసరమైతే రైతుల ప్రజల క్షేమం కోసం తాము అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హితవు పలికారు. సోమవారం రాజాపేటలో ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మాయమాటలతో ప్రజలు, రైతులు మోస పోయారన్నారు.గతంలో కుర్రారం గ్రామంలో ఓ రైతు 600 అడుగుల లోతులో బోరువేసిన నీరు రాకపోగా కేసీఆర్ పాలనలో 100 అడుగులలోపే ఆకాశగంగ పైకి వచ్చిందని, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి పాలనలో కాంగ్రెస్ వచ్చింది వర్షం పోయిందని రైతులు ఆరోపిస్తున్నారన్నారు.భూగర్భజలాలు కూడా అడుగంటి పోయాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు కుంటలు నీటితో నింపిన ఘనత కేసీఆర్ పాలనకే దక్కిందన్నారు. అవగాహన లేని కాంగ్రెస్ ఆలేరు నాయకులు గంధమల్ల ప్రాజెక్ట్ కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రెడిమేడ్‌గా ఉన్న ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ ప్రజలకు నీరందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందన్నారు. మల్లన్నసాగర్ 15, 16 ప్యాకేజీ ద్వారా నీటిని వదిలితే రాజపేట మండలం, ఇతర ప్రాంతాలకు కాల్వల ద్వారా చెరువులలోకి నీరు వస్తుందన్నారు.తమను కోరితే ప్రజల కోసం, రైతుల కొరకు అవగాహన కల్పిస్తామన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు బోళ్ల కొండల్‌రెడ్డి, జూలుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, మెండుపద్మారెడ్డి, ఎర్రగోకుల జస్వంత్, మండలసెక్రెటరీ సంధిల భాస్కర్‌గౌడ్ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, బీర్ల మహేష్, మాడిశెట్టి సత్యనారాయణ ఎర్రగోకుల రాజు, గిరిరాజు వెంకటయ్య, అంకతి వెంకటేశం పాల్గొన్నారు.



పాముకాటుకు గురైన మహిళకు సేవలందించిన గౌటే ఫౌండేషన్

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని మహిళా రైతు బిళ్ళకుదురు నాగమ్మ కోల్బాయి వద్ద వ్యవసాయ పొలంలో ముదురు తీసే సందర్భంలో పాముకాటుకు గురైంది. సమాచారం తెలుసుకున్న గౌటె ఫౌండేషన్ చైర్మెన్ గౌటె లక్ష్మణ్ సభ్యులు, గ్రామస్తులు మేడిశెట్టి సురేందర్, సంగేమ్ మధు, సంగెమ్ వేణులతో కలిసి రాజపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రెఫర్‌పై భువనగిరి ఆస్పత్రికి గౌటె లక్ష్మణ్ సొంత వాహనంలో తరలిస్తూ ఫోన్ ద్వారా ప్రభుత్వవిప్ బీర్ల అయి లయ్యకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన ఆయన బీర్ల ఫౌండేషన్ వాహనం పంపి ంచారు.పరిస్థితిని డాక్టర్లకు వివరించి దగ్గరుండి వైద్య సేవలు అందేలా చూశారు. సకాలంలో ఆసుపత్రికి రావడంతో ప్రమాదం నుండి బయటపడినట్లు వైద్యులు తెలిపారు.దీంతో గౌటె ఫౌండేషన్ చైర్మెన్ లక్ష్మణ్‌తో పాటు సేవలందించిన సురేందర్, మధు, వేణులను పలువురు అభినందించారు.



ఆరుట్ల రామచంద్రారెడ్డి స్ఫూర్తితో భూ పోరాటాలు నిర్వహించాలి

• సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన ఆరుట్ల రామచంద్రారెడ్డి స్ఫూర్తితో భూ పోరాటాలు నిర్వహించాలని, నిరుపేదలకు భూములు పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రజలకు పిలుపునిచ్చారు.ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రవి అధ్యక్షతన ఆరుట్ల రామచంద్రారెడ్డి 39వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ హరిజన, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ప్రభుత్వం భూములు పట్టాలు పంపిణీ చేసినవి, ఆలేరు నియోజకవర్గంలోని భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిరుపేదల భూములు తక్కువ ధరలకు కొనుగోలు చేసి కాగితాలు రాయించుకొని హరిజన భూములపై వచ్చిన ఫిర్యాదులు విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగు తాగునీటి సమస్య గత 40 సంవత్సరాలు గడిచినా గంధమల్ల రిజర్వాయర్, బునాది గాని కాలువలకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. గుండాల మండలానికి జనగాం నవాబుపేట రిజర్వాయర్ ద్వారా చెరువులు కుంటలు వెంటనే నింపి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కొలనుపాకతో పాటు జిల్లాలోని పలు మండలాలలో రాత్రి సమయాలలో అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముందుగా ఆరుట్ల రామచంద్రారెడ్డితో పాటుసాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకులకు పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం రాజపేట. ఆలేరు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల సుశీలదేవి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కొల్లూరు రాజయ్య,చౌడబోయిన కనకయ్య, చిగుర్ల లింగం, మాటూరు జానమ్మ, పోతు ప్రవీణ్‌పాల్గొన్నారు.

బిజ్జాల సాయికిరణ్‌కు మూడు రాష్ట్రాల జాతీయ అవార్డు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ చెందిన బిజ్జాల సాయికిరణ్‌కు మూడు రాష్ట్రాల జాతీయ అవార్డు దక్కడంతో సోమవారం పలువురు సత్కరించి అభినందించారు.ఆర్యవైశ్య కులానికి చెందిన బిజ్జాల నిర్మల విశ్వనాధం కుమారుడైన సాయికిరణ్‌కు 3 రాష్ట్రాలకు సంబంధించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి అధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణానికి చెందిన గంప శ్రీమన్, మురారిశెట్టి చంద్రముళి, ప్రముఖ వ్యాపారవేత విశ్వనాధం గుప్తా, పల్లా సంజీవరెడ్డి, పల్లా రవీందర్‌రెడ్డి, దొంతులరాజు, బిల్లా శ్రీనివాస్, పొదుటూరిరమేష్, నాగమల్ల శ్రీనివాస్, గడ్డం ఆంజనేయులు, గుండ వీరేశం తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్‌లో.. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయపురం

మండలకేంద్రంలో సోమవారం శ్రీరాములింగేశ్వర దేవాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శ్రీ గోకుల్ గొర్రెల కాపరుల సహకార సంఘం,యాదవసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓట్లు కొట్టే కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై జగన్ ప్రారంభించారు.అనంతరం గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బచ్చనగోని గాలయ్య, ఉపాధ్యక్షుడు ఉబ్బు బాలరాజు,కార్యదర్శి కడారిమల్లేష్, సంఘంసభ్యులు సోమనబోయినఐలయ్య,జక్కల వెంకటేశం,గవ్వల జంగయ్య,మాజీ అధ్యక్షులు అందే యాదయ్య,జక్కల యాదయ్య,యువజన సంఘం అధ్యక్షుడు సోమనబోయిన చంద్రశేఖర్,సభ్యులు బైకని నరేందర్,అందే నరేష్,సోమనబోయిన కృష్ణకుమార్,లింగస్వామి,నిరంజన్,గంటిలశేఖర్, జక్కలశ్రీశైలం,గవ్వల సందీప్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ యువజన నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు.మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ విద్యాసంస్థల నిర్మాణాలు అక్రమమని, ఎలాంటి అనుమతులు లేవని అని హైడ్రా నోటీసులు ఇవ్వడం, కేసులు పెట్టడం వెనుక రాజకీయ ప్రమేయం ఉందని, రాజకీయ కక్షసాధింపు చర్యలను తక్షణమే మానుకోవాలని ఉప్పు కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రభుత్వం నుండి అన్ని రకాల అనుమతులు తీసుకొని అనురాగ్ విద్యా సంస్థల నిర్మాణం జరిగిందన్నారు.కేవలం ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో రాజకీయ అవకాశవాదంతోనే ప్రతిపక్ష పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక విద్యాసంస్థలపై విషప్రచారం చేయడంతో పాటు కుట్ర చేస్తున్నారని తెలంగాణ సమాజం పూర్తిగా గమనిస్తుందని ఉప్పు కృష్ణ తెలిపారు.బ్లాక్‌మెయిల్, కక్ష సాధింపు రాజకీయాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కూడా రాజేశ్వర్‌రెడ్డి పాత్ర, ప్రమేయం ఉందని, ఆయన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉందని తెలిపారు.

శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌కు ఆయన ఘనంగా స్వాగతం పలికారు.శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాదవసోదరులతో కలిసి నృత్యం చేశారు.అనంతరం మాట్లాడుతూ రాబోయే శ్రీ కృష్ణజన్మాష్టమి వరకు మిర్యాలగూడ యాదవసంఘం భవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని బీర్ల ఐలయ్య చెప్పారు.ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు,బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

అదేవిధంగా కృష్ణాష్టమి సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.భక్తితో నిండిన ఈ కృష్ణాష్టమి పర్వదినం ప్రజల జీవితంలో ఆనందం, శాంతి నింపాలని శ్రీ కృష్ణ భగవానుడిని కోరుకున్నామని తెలిపారు.రాష్ట్రంపై,ప్రజలపై ఆ శ్రీకృష్ణుడి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.



రఘునాథపురంలో నగర సంకీర్తన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో సోమవారం శ్రీ కృష్ణా జన్మాష్టమి సందర్భంగా పొట్టిమర్రి శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంభక్త బృందం రఘునాథపురం, సాదివెల్లి గ్రామాల భగత్‌సేవా సమాజం శాఖ అధ్వర్యంలో నగరసంకీర్తర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చిన్నగౌరాయిపల్లిని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా

• ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

చిన్న గౌరాయపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.మండలం చిన్న గౌరాయిపల్లి గ్రామంలో సోమవారం వాటర్ ప్లాంట్‌ను ఆయన ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్య కు చిన్న గౌరాయపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరగా గ్రామ అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు,గ్రామప్రజలు తదితరులు,పాల్గొన్నారు.

నేడు యాదగిరిగుట్టకు గవర్నర్ రాక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహస్వామి దర్శించుకున్నట్లు ఆలయ ఈవో ఏ భాస్కర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు గవర్నర్ పర్యటన దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఆలయమర్యాదలతో ఫోటో కాల్ దర్శనం ఉన్నందున స్థానికులకు కల్పించే దర్శనసమయంలో 9:30 నుండి 10 గంటల వరకు స్వామివారి బ్రేక్‌దర్శనాన్ని ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లపల్లి

యువత చదువుతోపాటు ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృధాగా ఉండకుండా తమకు తోచిన ఏదో ఒక స్వయం ఉపాధి పని ఎంచుకోవాలని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మిస్టర్ చాయ్ టీ కొట్టు దుకాణాన్ని వారు ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృధాగా ఉండకుండా ఏదో ఒక ఉపాధిని ఎంచుకోవడం వల్ల వారి కుటుంబానికి ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉటుకూరి వేమన్ రెడ్డి, ఎలిమినేట్ సాయి, ఏరుకొండ ఆంజనేయులు, చంద్రయ్య, సైదులు, వెంకటయ్య, జంగయ్య, టీ కొట్టు నిర్వాహకులు శ్రీకాంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను కలిసిన యాతాకుల

నవతెలంగాణ-నకిరేకల్



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని హైదరాబాద్‌లోని వారి నివాసంలో నకిరేకల్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యాతాకుల ఉదయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణలో విజయం సాధించడం పట్ల ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

కోదాడ చెరువు శిఖం భూమి కబ్జాకు యత్నం

- గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లతో మట్టి చెత్తాచెదారం చెరువులో పోస్తున్న వైనం

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ పెద్ద చెరువు శిఖం భూమి కబ్జా చేయాలని కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.గతంలో ఇదే ప్రదేశంలో డబ్బా కొట్లు ఏర్పాటు చేయాలని కొంతమంది మట్టి పోయడంతో పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన ఎస్ఎస్సీ అధికారులు మున్సిపల్ అధికారులు ఇదే ప్రదేశంలో ప్రభుత్వ స్థలం, ఎఫ్‌టీఎల్ పరిధి అని బోర్డు ఏర్పాటు చేశారు. అబోర్డును పీకి వేసి యథేచ్ఛగా చెత్తాచెదారాన్ని మట్టిని గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లతో పోస్తూ కబ్జాకు ప్రయత్నిస్తున్నారు. పట్టణంలో రహదారి వెంట గజం స్థలం లక్షల రూపాయలు పలకడంతో ఈ తంతు జోరుగా సాగుతుంది.సోమవారం కృష్ణాష్టమి పండుగ, అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని చెరువులో పోస్తున్నారు.ఒకవేళ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పోసిన చెత్తను బయటకు కనీసం తియ్యరని పట్టణవాసులు తెలుపుతున్నారు. చెరువు శిఖం భూములకు ఇప్పటికే అనేక ఎకరాలకు పట్టాలు కూడా సృష్టించుకున్నట్లు పలువురు చర్చించుకుంటు న్నారు.ఇప్పటికే కోదాడ పెద్దచెరువు వందల ఎకరాలు కబ్జాకు గురైంది.ఇటీవల చెరువు ఎండి పోవడంతో చెరువు చుట్టూరా అనేక ఎకరాలు కొంతమంది కబ్జా చేశారు.హైదరాబాదులో నిర్వహిస్తున్న హైడ్రాను కోదాడలో కూడా ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, పెద్ద చెరువు కు పూర్వ వైభవం తీసుకుని రావాలని, తిరిగి ఆక్రమణలకు గురికాకుండా చుట్టూరా రక్షణ గోడను ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.



సక్కుబాయమ్మ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు

సక్కుబాయిమ్మ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. మాజీ సీపీఐ జిల్లా కార్యదర్శి సతీమణి ఇటీవల కాలంలో మరణించడంతో ఆమె చిత్రపటానికి జోహార్లర్పించి మాట్లాడారు.స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ తరఫున ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు దొడ్డ నారాయణరావు అన్నారు.ఆయనకు సక్కుబాయమ్మ చేదోడు వాదోడుగా ఉంటూ నారాయణరావును ముందుకు కొనసాగడంలో కీలకపాత్ర పోషించారన్నారు. అటువంటి వ్యక్తి అకస్మాత్తుగా మరణించడం కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలకు తీరని లోటన్నారు. నారాయణరావు మనోధైర్యంతో ముందుకు కొనసాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వంరావు,దొడ్డ నారాయణరావు, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి నాగాటి రాములు, సీపీఐ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి కల్పించాలి

- 42శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి
- బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి ఇవ్వాలని బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్ కోరారు. సోమవారం స్థానికంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మీడియా రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, అనేక కేసులను తట్టుకుని, నేతగా పేరు తెచ్చుకున్నారన్నారు. మల్లన్నకు బడుగు బలహీన వర్గాల సమస్యలు పూర్తిగా అవగాహన ఉన్న సామాజిక సేవకుడు అన్నారు. తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి కట్టబెట్టడం ద్వారా బీసీల తో పాటు అన్ని కులాల సామాజిక వర్గాలతో పాటు నిరుద్యోగులకు, ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం ప్రాముఖ్యతను పెంచుతుందన్నారు. అలాగే, బీసీలకు ఇప్పటి ప్రభుత్వం వాగ్దానం చేసిన 42% రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బల్గూరి శ్రీనివాస్, బంటు శ్రీనివాస్, ఉబ్బ పెల్లి కాశయ్య, ఎస్.కె అబ్దుల్లా, వల్లాల అమృతారెడ్డి, గొట్టిముక్కల లక్ష్మణాచారి, టాగూర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రేషన్ బియ్యం పట్టివేత నరుగురి పై కేసు నమోదు

నవతెలంగాణ-మద్దిరాల

అక్రమంగా డిసిఎంపై తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకొని సీజ్ చేసి నలుగురి పై కేసు నమోదు చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై యం వీరన్న తెలిపిన వివరాల ప్రకారం నకిరేకల్ గ్రామానికి చెందిన కాసం వీరభద్రయ్య నకిరేకల్ చుట్టుపక్కల గ్రామాలలో, తండాలలో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ బియ్యంను ప్రభుత్వంను మోసగిస్తూ తక్కువ దరకు సుమారు 23 క్వింటాళ్ళరేషన్ బియ్యం కొనుగోలు చేసి కిరాయి డిసిఎం నెంబర్ TS12UC 0179 మీద నకిరేకల్ నుండి నర్సింహులపేట మండలం నర్సింహులగూడెం గ్రామం వద్ద వున్న రాజరాజేశ్వరి రైస్ మిల్లు వద్ద మేకపోతుల గోవర్ధన్ రెడ్డికి అదిక ధరకు అమ్ముటకు నూతనకల్, మద్దిరాల మీదుగా అక్రమంగా రవాణా చేస్తుండగా సోమవారం ఉదయం ఎస్సై తమ సిబ్బందితో వాహనాలను సాధారణ తనికి నిర్వహిస్తుండగా బియ్యం పట్టుబడ్డాయని తెలిపారు. డిసిఎంను సీజ్ చేసి వ్యాపారి కాసం వీరభద్రయ్య డిసిఎం డ్రైవర్, డిసిఎం యజమాని, బియ్యం కొంటున్న మేకపోతుల గోవర్ధన్‌రెడ్డి మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



జానపద రంగస్థలం కళాకారులను ప్రోత్సహించాలి

హుజూర్‌నగర్ :జానపద రంగస్థలం కళాకారులను రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్వచ్ఛందసంస్థలు దాతలు ప్రోత్సహించాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్నగౌడ్ అన్నారు పట్టణంలోని సాయిబాబా కల్యాణమండపంలో జరుగుతున్న జానపద కళాకారుల కార్యక్రమాలు పాల్గొని ఆయన మాట్లాడారు అంతరించిపోతున్న కలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జానపదకళల ప్రదర్శనల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలలో చైతన్యం కలుగుతుందన్నారు.మానవుడి జీవితంలో అనుసరించాల్సిన కొన్ని విషయాలు కళారూపాల ద్వారా కళాకారులు ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు.పేద కళాకారులకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో పెన్షన్లు మంజూరు చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ,చప్పిడిభిక్షం, ముడుంబాదామోదరాచార్యులు, డప్పు కళాకారుడు,అవార్డు గ్రహీత అమరారపు సతీష్, బెంజిమెన్,చింతకాయల రాము, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు

రాచకొండ రైతులను ఇబ్బందుల గురి చేయొద్దు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అటవీ భూముల పై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు రాచకొండలో రైతులను ఇబ్బందులకు గురి చెయ్యొద్దని జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ కోరారు. సోమవారం ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ భూములకు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కెసిఆర్ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందన్నారు.దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అటవీ భూమి సమస్యలపై నూతన ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు.గతంలో వేసుకున్న బోర్ల బావి నీళ్ల అడుగంటి పోవడంతో కొత్తగా బోర్లు వేసుకోవడానికి సహకరించాలని కోరారు.ఫారెస్ట్,రెవిన్యూ భూమి సరిహద్దు వివాదాలను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

లచ్చమ్మగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తి చేయాలి: మండలంలోని లచ్చమ్మగూడెం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న 33/11కే.వి విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా విద్యుత్ ఎస్ఈ శ్రీనాద్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని తొందర్లోనే సబ్ స్టేషన్ పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని శ్రీనాథ్ తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో రాచకొండ మాజీ సర్పంచ్ కాట్రోతూ సాగర్,నాయకులు జక్కలి విక్రమ్,వలిగొండ మాధవ్,నల్లవోతు నరసింహ ఉన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వద్దు-సీఐటీయూ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వాలనే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఎస్ కే కరీమున్నీసా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లు రాకపోయినా అప్పులు చేసి పిల్లలకు వండిపెట్టి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అయినా ప్రభుత్వం ఏదో ఒక రోజు ఆలోచించి సరైన వేతనం ఇస్తూ, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇస్తుందని ఆశతో పనిచేస్తున్నారని అన్నారు. ఒకపక్క ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు, మరోపక్క పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు, కార్మికులకు ఇచ్చే వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇచ్చి కార్మికుల ఉపాధిని పోగొట్టాలని ఆలోచన దుర్మార్గమైన చర్యన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు మహేశ్వరి, దేబోరా, ముత్యాలు, కృష్ణమ్మ, నిర్మల, అండాలు, చంద్రశేఖర్, కె.పద్మ డి.పార్వతమ్మ మాధవి, తదితరులు పాల్గొన్నారు.



అనసూయమ్మ త్యాగాలు మరువలేనివి: మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) బలోపేతం కోసం ముదిరెడ్డి అనసూయమ్మ చేసిన త్యాగాలు మరువలేనివని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ అన్నారు.ఇటీవల మరణించిన అనసూర్యమ్మ కు టుంబాన్ని సోమవారం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డితో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సింహులగూడెం గ్రామంలో పార్టీని బలోపేతం చేసేందుకు అనసూయమ్మ ఎనలేని కృషి చేశారన్నారు. అనసూర్యమ్మ కుమారులైన ముదిరెడ్డిఆదిరెడ్డి ,ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న క్రమంలో హత్యలకు గురైనా మొక్కవోని ధైర్యంతో ఆమె పార్టీ కోసం పని చేశారని కొనియాడారు.కుమారులు భర్త చనిపోయినప్పటికి తాను నమ్మిన సిద్ధాంతం కో సం కడవరకు కమ్యూనిస్టుగా బతికిన మహాయోధురాలు అనసూయమ్మ అన్నారు.పార్టీ కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కోట గోపి,మండల కార్యదర్శి చందాచంద్రయ్య, గ్రామ కమిటీ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి, శాఖ కార్యదర్శి మారం వెంకటరెడ్డి, అనసూర్యమ్మ కుమారులు ముదిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి, కూతురు బోళ్ల శోభ, యువజన నాయకులు సాయి, తేజ,సూర్యతేజ,కోట చిన్నగోపి, తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ముగ్గురికి గాయాలు

- గాయపడిన వారిని పోలీస్ వాహనంలో తరలించి మానవత్వం చాటుకున్న పోలీసులు

నవతెలంగాణ-అడ్డగూడూరు



తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారి బొడ్డు గూడెం స్టేజి సమీపంలో సోమవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను పోలీసు వాహనంలో తరలించి మానవత్వం చాటుకున్నారు పోలీసులు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన గుండ తరుణ్ తిరుమలగిరి నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. అలాగే తొర్రూర్ మండల ంలోని చికాటాయపాలెంకు చెందిన మంగళపల్లి మల్సూర్, వేల్పుకొండ మహేం దర్, పోచంపల్లి వెళ్లి తిరిగి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. రెండు ద్విచక్ర వాహనాలు బొడ్డుగూడెం స్టేజి వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు పోలీసులకు, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అంబులెన్స్ ఆలస్యం కావడంతో గాయపడిన మాల్సూర్, మహేందర్ పోలీసులు పెట్రోలింగ్ వాహనంలో చాడ వరకు తీసుకువెళ్లారు. అక్కడకు 108 అంబులెన్స్ రావడంతో అందులో భువనగిరి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్





పీఆర్‌టీయూ నూతన కార్యవర్గాన్ని కడారి అనిత అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కడారి అనిత, అధ్యక్షులుగా వంటల ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శిగా చిక్కుల సుధాకర్, అసోసియేట్ అధ్యక్షులుగా వట్టే సైదులు, ఉపాధ్యక్షులుగా నాగం అనిల్‌రెడ్డి, కోనేటి వెంకటయ్య, కదిరి శ్రీరాములు, మహిళా ఉపాధ్యక్షురాలుగా మూడుదుడ్ల పద్మ , ఉప్పు నవత, కార్యదర్శిగా నిమ్మశెట్టి బిక్షమయ్య, పొడిచేటి శంకర్ వేముల శ్రీను, మహిళా కార్యదర్శిగా సురకంటి సునీత, కవిత ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డీపీఎస్ ఫణికుమార్, కాలం నారాయణరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లెగిసెట్టి సత్యనారాయణ, కప్పల యాదయ్య, బొబ్బిలి కవిత, మారపాక నరసయ్య, బొబ్బిలి శేఖర్‌రెడ్డి, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

శాలిగౌరారం :శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటలకు శాలిగౌరారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ తెలిపారు. సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారు ఉచితంగా పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి మందులు,అద్దాలు ఇస్తారన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారికి సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేస్తారని తెలిపారు. మండల ప్రజలు ఈ కంటి వైద్య శిభిరం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతిబింబించేవే పండుగలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

సాంప్రదాయాన్ని సంస్కృతిని ప్రతిబిమించేవే పండుగలు అని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, దూదిమెట్ల బాలరాజు లు అన్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయాన్ని సంస్కృతిని ప్రతిబింబిస్తాయని శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత నేటి తరం మీద ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య, స్వర్ణాల వెంకన్న, పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్ గంగుల బిక్షం, అరవ అశోక్, మహేష్, జొన్నలగడ్డ సాయి, దారం మల్లేష్, జంగా లక్ష్మణ్, చల్లా వెంకన్న, పొదిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్: ఆచార్య ప్రభాతినంద యోగేశ్వరల త్రైతసిద్ధాంతం ఆధ్వర్యంలో వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందని ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం, మానవజీవితంలో అంతర్భాగమై ఉన్నాయన్నారు, నీతి, నిజాయితీ ద్వారా జీవనం గడిపే వారికి భగవద్గీత ఎంతో మనోధైర్యాన్ని ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పోటు జయవాణి, కడియాల రామకృష్ణ, వంగాల మహేష్, రాము,ఎస్‌కె.కృష్ణ,సీహెచ్.నర్సింహారావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల:చిట్యాల మండలంలోని వనిపాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సుమారు25000 రూపాయల విలువగల 70 షుడస్, రెండు జతల సాక్స్ కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం డాక్టర్ భాస్కరాచారి శిరీష దంపతులు బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దంపతులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం గెజిటెడ్



ప్రధానోపాధ్యాయులు బాణాల శ్రీనయాచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దంతూరి సైదులు చోల్లేటి నరసింహ చారి మహేందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

29న ఆవాజ్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ -చౌటుప్పల్

ఈ నెల 29న చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని షాదీఖానాలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆవాజ్ తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యులు మహ్మద్ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆవాజ్ కమిటీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-అడ్డ గూడూరు

మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడిగా బాలురు, గోపికలుగా బాలికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మమత, ఆయా అశ్విని , పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు

- ముక్కు పిండి వసూలు చేస్తున్న వైద్యులు
- డెంగ్యూ అని తేలితే రూ.50 వేల ఫీజు
- గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ మండలంలోని ప్రజలు జ్వరాలతో అల్లాడుతున్నారు. జ్వరం వచ్చిందంటే భయపడాల్సిన పరిస్థితి.ఆస్పత్రికి వెళితే రూ.వేలల్లో ఫీజులు.. జ్వరం వచ్చిన వ్యక్తి ఆసుపత్రికి వస్తే మొదటగా ఎన్ని రోజుల నుండి జ్వరం వస్తుంది అని అడిగి మూడు రోజులు దాటితే రక్త పరీక్షలు చేసి అనంతరం రిపోర్టులలో డెంగ్యూ జ్వరం అయితే రూ.50 వేలు రెడీ చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు వాపోతున్నారు. పట్టణంలోని ఆస్పత్రుల్లో బెడ్లు ఖాళీ లేక కూర్చుని సెలూన్ పెట్టించుకున్న పరిస్థితులు అనేకం ఉన్నాయి.ముఖ్యంగా కాపుగల్లు, కూచిపూడి, రెడ్లకుంట, నల్లబండగూడెం, గుడిబండ గ్రామాలలో అధికంగా డెంగ్యూ జ్వరాలు ఉన్నాయి.కొంతమందికి కాళ్ల వాపుతో రెండు మూడువారాల వరకు నడవలేని పరిస్థితి, దురద రావడం, కీళ్ళ,వొళ్ళునొప్పులు రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.



అంతేకాకుండా జ్వరం తగ్గడానికి ఇచ్చిన యాంటీబయాటిక్ ఇంజక్షన్ల వలన నోట్లో పొక్కులు కావడం లాంటివి విపరీతంగా అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తొగర్రాయి గ్రామంలో ప్లేట్లెట్లు తగ్గి ఓ వ్యక్తి మరణించినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇంట్లో ఇంటికి ఇద్దరు చొప్పున జ్వర పీడితులు ఉన్నారు. ఇంట్లో ఒకరికి జ్వరం వచ్చినది అంటే ఇంట్లో ఉన్న సభ్యుల మొత్తానికి వస్తుంది అని వాపోతున్నారు.చికున్‌గున్యా కేసులు కూడా అనేకం వస్తున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు.

ఇంత జరుగుతున్న ప్రభుత్వ వైద్యులు గ్రామాలలో ఎలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం లేదని తెలుపుతున్నారు.

పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం....

పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.ప్రజాప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేకఅధికారుల పాలన రావడంతో పనులు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.ఇతర శాఖలకు సంబంధించిన అధికారులను ఆయాగ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించడంతో వారు తమ శాఖ పనులు చక్కబెట్టడంతో పాటు తమకు ఇచ్చిన గ్రామాల పనులు చక్కబెట్టడం తలకుమించిన భారంగా మారింది.అంతేకాకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా జ్వరాలురావడంతో ఏం చేయలేని పరిస్థితి దాపురించింది. గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులు సైతం గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తీసుకురావడం లేదు. ఏ పని చేయాలన్న డబ్బులతో ముడిపడి ఉండడంతో వారు కూడా చూసి చూడనట్లుగా పదిలేస్తున్నారు.దీంతో గ్రామాలు ఆపరిశుభ్రంగా మారాయి.అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి దీంతో ప్రజలు జబ్బులు బారిన పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామీణప్రాంతాలలో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని. ప్రజల కోరుతున్నారు.

డెంగ్యూ జ్వరం - కారణాలు, లక్షణాలు,

డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి, మరియు రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు మరియు కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం మరియు షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది.డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్‌లకు సంబంధించినవి.సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం ద్వారా మీరు డెంగ్యూ జ్వరం పొందలేరుబీ బదులుగా, డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. సోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది - కానీ ఇతర మూడు డెంగ్యూ జ్వరం వైరస్ రకాలకు కాదు. భవిష్యత్తులో మీరు ఇతర మూడు రకాల వైరస్‌ల ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగ్యూ జ్వరంలక్షణాలు

లక్షణాలు, సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల నుండి ప్రారంభమవుతాయి,.10 రోజుల వరకు ఉంటాయి:ఆకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు), తీవ్రమ్మైన తలనొప్పి, కళ్ళు వెనుక నొప్పి, తీవ్రమైన కండరాల నొప్పి, అలసట వికారం, వాంతులు కావడం, అతిసారం, చర్మంపై దద్దుర్లు, ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది. తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్ళలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి)

కొన్నిసార్లు, డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు తేలికపాటివి ,



ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. చిన్నపిల్లలు మరియు మునుపెన్నడూ ఇన్ఫెక్షన్ లేని వ్యక్తులు పెద్ద పిల్లలు మరియు పెద్దల కంటే తేలికపాటి కేసులను కలిగి ఉంటారు. అయినప్పటికీ, వారు తీవ్రమైన సమస్యలను అభివృద్ధి చేయవచ్చు.

డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు మరియు చిగుళ్ళ నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం మరియు రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరియు మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సింద్రోమ్ అంటారు.బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న వ్యక్తులు ,రెండవ లేదా పదేపదే డెంగ్యూ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులు డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు.మీ రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు మరియు లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. ,మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్‌లెట్స్) తగ్గింది. ఇది స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం మరియు మరణానికి కూడా దారితీస్తుంది.

తీవ్రమైన డెంగ్యూ జ్వరం హెచ్చరిక సంకేతాలు

ఇది త్వరగా అభివృద్ధి చెందగల ప్రాణాంతక అత్యవసర పరిస్థితి. హెచ్చరిక సంకేతాలు సాధారణంగా మీ జ్వరం తగ్గిన తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ప్రారంభమవుతాయి మరియు క్రింది సంకేతాలు మరియు లక్షణాలను కలిగి ఉండవచ్చు:

తీవ్రమైన కడుపు నొప్పి, తరచుగా వాంతులు, చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం , మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం, చర్మం కింద రక్తస్రావం, ఇది గాయం లాగా ఉండవచ్చు, శ్వాస ఆడకపోవడం (కష్టం లేదా వేగవంతమైన శ్వాస), అలసిపోవడం, చిరాకు లేదా చంచలత్వం వంటి లక్షణాలు ఉంటాయి.



రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్రంలో రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు సోమవారం మండల పరిధిలోని మాచినపల్లి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఇప్పటికీ రెండు లక్షల లోపు రైతులందరికీ రుణమాఫీ చేసినట్లు తెలిపారు రెండు లక్షలకు పైన ఉన్న ప్రతి రైతు రుణమాఫీ చేయడం కోసం ప్రభుత్వ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని సాంకేతిక లోపం వల్ల జాప్యం జరుగుతుంది కానీ మాఫీ చేయడం మాత్రం ఖాయమని అన్నారు. రేపటినుండి వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారులు రుణమాఫీ పొందని వారి ఇంటింటికి వచ్చి సర్వే చేసి ప్రభుత్వ ఉన్నత అధికారులకు అందజేస్తారని వెంటనే వారికి రుణమాఫీ ప్రభుత్వం ప్రకటిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేని రైతులు కూడా ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఉమ్మడి మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ తేవడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నానని అన్నారు మండల పరిధిలోని అన్ని గ్రామాల అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నాని త్వరలోనే రోడ్ల నిర్మాణ పనులు మొదలవుతాయని హామీ ఇచ్చారు అవసరం ఉన్నచోట్ల చెక్ డ్యాములు బ్రిడ్జిల నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది గ్రామాలలో పరిశుభ్రతను పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ మురికి కాలువలలో నీళ్ల నిలువ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లించి ప్రతి ఒక్కరిని పరిశుభ్రత పాటించేలా చూడాలని ఆదేశించారు విధుల పట్ల వైద్య ఆరోగ్య, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం ఆ గ్రామంలో ఇటీవల అకాల వర్షానికి పిడుగు పడి జత పశువులు మరణించడంతో బాధిత రైతు గుగులోతు రాములు కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుండి వచ్చే బీమా తో పాటు తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల మల్లారెడ్డి తల్లి రమణమ్మకు ఇటీవల యాక్సిడెంట్ జరగడంతో కాలు విరిగిన విషయాన్ని తెలుసుకొని ఆమెను ,ఆమెతో పాటు మాజీ ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి కు డెంగ్యూ జ్వరం రావడంతో ఇరువురిని పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీర మల్లయ్య వీరమల్ల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంపెల్లి మల్లారెడ్డి, రామ సహాయం అనూప్ రెడ్డి, కట్ట మల్లారెడ్డి పసుల అశోక్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చురుకంటి చంద్రారెడ్డి బొడ్డుపెల్లి అంజయ్య బండారు లింగారెడ్డి పాల్వాయి నాగరాజు, వల్లమల్ల జయకర్, పసుల అశోక్ యాదవ్ సురుగు రామచంద్రు వీరబోయిన వెంకన్న, బొల్లేద్దు నాగరాజు,,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలప్పుడే పార్టీలు.. ఎన్నికలయ్యాక పార్టీలకతీతంగా అభివృద్ధి

- ప్రభుత్వ స్థలాలను మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలి
- గ్రామాలలో బెల్ట్ షాపులు ఉండొద్దని మరోసారి హెచ్చరిక
- మల్కాపురం గ్రామస్తులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

గ్రామాలలో ఉన్న ప్రభుత్వ స్థలాలను మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రయోజనాలకు ఉపయోగిస్తామని చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామస్తులకు తెలిపారు.ఆదివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు,అభివృద్ధి పనుల కోసం హైదరాబాదులోని నివాసంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని దండు మల్కాపురం మాజీ సర్పంచ్ బొంతల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎన్నికల వరకే పార్టీలు అని ఎన్నికల తర్వాత పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలను సర్వతో ముఖాభివృద్ధి పరచడమే తన లక్ష్యమని,దాంట్లో భాగంగానే ఉదయం నుండి తాగుడుకు బానిసలు గా మారకుండా గ్రామంలో బెల్ట్ షాపులను మూసి వేస్తున్నామని తెలిపారు.అయినా కూడా రహస్యంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.గ్రామస్తుల ముందే పోలీస్ అధికారులకు ఫోన్ చేసి గ్రామంలో ఒక్క బెల్ట్ షాపు కూడా నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరొక మారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచర్ల లక్ష్మీ జనార్ధన్ గ్రామస్తులు మీసాల నరసింహ, మీసాల శ్రీను, మహేష్, సుఖేందర్, పటేల్ వెంకటరెడ్డి, వెంకట్ రెడ్డి, చింతల ఎల్లేష్, ప్రభాకర్, రంగయ్య, ఐలయ్య, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలి

- సీపీఎస్ స్థానంలో కొత్తగా యూపీఎస్ ను అమలు చేయాలి
- తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా

జిల్లా అధ్యక్షులు షేక్ బడేసాహెబ్, జిల్లా కార్యదర్శి షేక్ జాఫర్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఉన్న మైనార్టీ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ బడేసాహెబ్ , జిల్లా కార్యదర్శి షేక్ జాఫర్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానంగా జిల్లాలో మైనారిటీ ఎంప్లాయిస్‌వలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందులో మైనార్టీ విద్యాసంస్థలలో రిజర్వేషన్లు, మైనార్టీ ఎంప్లాయిస్ నూతన సభ్యత్వాలను నమోదు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు, పెండింగ్ బిల్స్ మంజూరు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా పెన్షన్ పథకం సీపీఎస్ స్థానంలో ఓపియస్ పాతది అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు సరైన సమయంలో అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజామైనోద్దీన్, జిల్లా ట్రెజరర్ మహమ్మద్ షోహెబ్, షేక్ అల్లావుద్దీన్, జానీ బాబు, గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ షబ్బీర్ అహ్మద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



కురుమ మఠం అభివృద్ధికి కృషి

- కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

కురుమ మఠం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ,కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాల అన్నారు. ఆలేరు మండలం కురుమ మండల కమిటీ సభ్యులు, మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమవారం కురుమ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ మఠం అభివృద్ధి అంశం, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు పేరపు శ్రీశైలం ,కూళ్ల నర్సింహులు, జుకంటి రమేష్, పేరపు సిద్దులు ,పర్శ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలేరులో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణం మండలంలోని పలు గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు పలువురు సోమవారం ఘనంగా నిర్వహించారు.చిన్నారులను నూతన వస్త్రాలు ధరింపజేసి కృష్ణుని వేషం దారణ చేశారు. గోపికల చిత్రాలు, ఉట్టి ,పిల్లనగ్రోవిలో చిన్నారులకు అందజేశారు. చిన్నారులకు నూతన వస్త్రాలతో పాటు నగలతో అందంగా ముస్తాబు చేశారు. చిన్నారులు పలువురుని అలరించారు. యువకులు పలుచోట్ల ఉట్టి కొట్టి కృష్ణాష్టమి వేడుకలలో సంబరాలు నిర్వహించారు.





పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని పబ్లిక్‌క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలని బుక్ హౌస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి రఘువరణ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ పుస్తక ప్రదర్శనశాల సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.పుస్తక ప్రదర్శనశాలలో సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు, తెలంగాణ ఉద్యమ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలు, అనేక పుస్తకాలు సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ పుస్తక ప్రదర్శన విషయాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో బ్యాంకులో అగ్ని ప్రమాదం

- ఎస్‌బీఐలో ఎగిసి పడుతున్న మంటలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

షార్ట్ సర్క్యూట్తో బ్యాంకులో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన సోమవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎస్బిఐ శాఖలో చోటుచేసుకుంది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం బ్యాంకులో విద్యుత్తు మరమ్మతులు పూర్తిచేసిన కొద్దిసేపటికే షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు ఎగిసి పడ్డాయి. బ్యాంకు సిబ్బంది సమాచారంతో గర్నాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనలో రెండు ఏసీలు ఒక సిస్టం దగ్ధమైనట్లు... సుమారు రూ. రెండు లక్షల మేర ఆస్తి నష్టం వాటిలినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు.



బిజినెస్

శేఖర్ శర్మ ఐపిఒ నిబంధనల ఉల్లంఘన...!

- పేటియం షేర్లలో కుదుపు



ముంబయి : పేటియం ప్రమోటర్, సిఇఒ విజయ్ శేఖర్ శర్మ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు ఉల్లంఘించారని మార్కెట్ రెగ్యూలేటర్ సెబీ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. శేఖర్ శర్మతో పాటు మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు అందినట్లు మనీకంట్రోల్ ఓ కథనం వెల్లడించింది. దీంతో సోమవారం పేటియం షేర్లు ఓ కుదుపునకు గురైయ్యాయి. ఓ దశలో ఆ సంస్థ షేర్లు 8.8 శాతం పతనమై రూ.505.25కు దిగజారగా.. అనంతరం కొంత కోలుకుని తుదకు 4.48 శాతం నష్టంతో రూ.530 వద్ద ముగిసింది.

మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ 2021 నవంబర్‌లో ఐపిఒకు వచ్చినప్పుడు క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదు. సెబీకి ఐపిఒ పత్రాలు సమర్పించినప్పుడు విజయ్ శేఖర్ శర్మ ఆ సంస్థ ఉద్యోగిగా కాకుండా ప్రమోటర్‌గా యాజమాన్య నియంత్రణ కలిగి ఉన్నట్లు తెలిపారు. పేటియం వైఖరిని బోర్డు సభ్యులు ఆమోదిస్తున్నారా? లేదా? తెలుపాలంటూ వారికీ సెబీ నోటీసులు జారీ చేసింది. ఐపిఒలో విజయ్‌శేఖర్ శర్మను లార్జ్ షేర్ హోల్డర్ అని పేర్కొన్నారు. సెబీ నిబంధనల ప్రకారం.. ప్రమోటర్లు ఐపిఒ తర్వాత ఉద్యోగి స్టాక్ ఆప్షన్లు అందుకోవడంపై నిషేధం. దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎక్స్చేంజీలు సైతం వివరణ కోరినట్లు తెలుస్తోంది. 2021లో ఐపిఒకు వెళ్లడానికి ముందే పేటియం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ తన వాటాలో 5 శాతం తన కుటుంబ ట్రస్ట్ విఎస్ఎస్ హోల్డింగ్ ట్రస్ట్‌కు బదిలీ చేశారు. అనంతరం ఆయన వాటా 9.6 శాతానికి తగ్గింది. దీంతో కంపెనీ నిర్వహణ బాధ్యతలు నిర్వహించవచ్చునని పేటియం వర్గాలు తెలిపాయి. 10 శాతం లోపే వాటా గల వాటాదారులు కంపెనీని ప్రొఫెషనల్‌గా మేనేజ్ చేయొచ్చునని తెలుస్తోంది.

2021లో పేటియం ఇష్యూ ధర రూ.2150 కాగా.. 9 శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. ఆ తర్వాత ఎప్పుడు కూడా ఆ స్థాయికి చేరలేదు. మదుపర్లకు భారీ నష్టాలను మిగిలిచ్చింది. పేటియం తన విలువను పెంచి చూపిందనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు నిబంధనలు ఉల్లంఘించి సరైన డాక్యూమెంట్లు లేకపోయిన వేలాది ఖాతాలు జారీ చేయడంతో పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఇటీవల చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఆ సంస్థ షేరు ధర రూ.310 వద్ద కనిష్టాన్ని తాకింది. ఇటీవలే కోలుకుంటున్న పేటియంపై మళ్లీ సెబీ పిడుగు పడింది. సెబీ నోటీసులపై పేటియం స్పందిస్తూ.. ఇదేం కొత్త విషయం కాదని పేర్కొంది. మార్చి 31, జూన్ 30తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లోనూ స్టాక్ ఆప్షన్ వివరాలు వెల్లడించామని పేర్కొంది. సెబీకి కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని తెలిపింది.

ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్

నవతెలంగాణ: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్లో మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన ఏ,డీ,ఈ విటమిన్లు ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని గుర్తించిన బంగే ఇండియా, ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను కొత్త VitoProtect ఫార్ములాతో ప్రారంభించింది.

ఇక రుణాలు తీసుకోవడం సులభం



న్యూఢిల్లీ : రుణాలు తీసుకోవడాన్ని మరింత సులభతరం చేయనున్నట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఇందుకోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్‌ఐ)ను తీసుకురానున్నట్లు పేర్కొంది. గతేడాదే ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరుతో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. సోమవారం బెంగళూరులో శక్తికాంత ఓ సమావేశంలో మాట్లాడుతూ.. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో అదే తరహాలో రుణ వితరణలో యుఎల్‌ఐ కూడా దూసుకుపోనుందన్నారు. భూ రికార్డులు సహా ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్‌ఐ పని చేస్తుందన్నారు. దీంతో రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఖాతాదారుడి సమగ్ర ఆర్థిక వివరాలను ఆర్‌బిఐ సేకరించనుందని తెలుస్తోంది.

అందుబాటు ధరలో సామ్సంగ్ గెలాక్సీ ఏ55, ఏ35

నవతెలంగాణ-హైదరాబాద్: సామ్సంగ్ గెలాక్సీ ఏ55 5 జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్ ఫోన్లపై గతంలో ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్లతో ఇవి అందుబాటులో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. పరిమిత వ్యవధి ఆఫర్ కింద గెలాక్సీ ఏ55 రూ.33999తో ప్రారంభం వివరాలు కానుండగా, ఏ35 రూ.25999 ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్లు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగు పరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్ గ్రేడ్లు, ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్లు కలిగి ఉన్నట్లు సంస్థ తెలిపింది. అదేవిధంగా వివిధ బ్యాంకుల క్రెడిట్కార్డులపై వరుసగా గెలాక్సీ ఏ55పై రూ.6000, ఏ35పై 5000 క్యాష్బ్యాక్ అవకాశంతో పాటు, ఆరునెలల వరకు ఈఎంఐ సదుపాయాన్ని అందుబాటులో ఉంచింది. అదే విధంగా గరిష్టంగా ఏ55పై రూ.6000, ఏ35 రూ.5000 వరకు అప్ గ్రేడ్ బోనస్ కూడా పొందే అవకాశం ఉంది. అయితే క్యాష్బ్యాక్ లేదా అప్ గ్రేడ్ బోనస్లలో ఒక్కదానిని మాత్రమే పొందవచ్చు.

ఫోన్‌పేలో UPIపై క్రెడిట్ లైన్ సౌకర్యం

నవతెలంగాణ-హైదరాబాద్: ఫోన్‌పే కస్టమర్ల సౌలభ్యం కోసం మరో అడుగు ముందుకేసింది. తమ ప్లాట్‌ఫామ్‌లో UPI పేమెంట్లకు క్రెడిట్ లైన్‌ను ఎనేబుల్ చేసుకునే అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చామని ఈ రోజు ప్రకటించింది. తమ బ్యాంక్‌ల నుండి క్రెడిట్ లైన్లు పొందే యూజర్లు ఇకపై వీటిని ఫోన్‌పేలో UPIకి లింక్ చేయవచ్చు. దీంతో మర్చంట్లకు ఎప్పటికప్పుడు సజావుగా పేమెంట్లు చేసేందుకు వీలవుతుంది. ఈ ఫీచర్ వల్ల లక్షలాది మర్చంట్ల వద్ద కస్టమర్లు తాము చేసే కొనుగోళ్లకు సౌకర్యవంతంగా పేమెంట్లు చేయగలరు. అంతేగాక స్వల్పకాలిక క్రెడిట్ సౌలభ్యాన్ని వినియోగించుకుని, వాళ్ల నెలవారీ ఖర్చులను మెరుగ్గా మేనేజ్ చేసుకోగలుగుతారు. అందుకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ యూపీఐ పరిధిని విస్తరించింది.

నెట్‌వర్క్ మెరుగుదలకు విఐ పెట్టుబడులు

నవతెలంగాణ : తెలంగాణలోని తమ వినియోగదారులకు డేటా స్పీడ్, కవరేజ్‌ను పెంచే దిశగా నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చడంపై భారీగా పెట్టుబడులు పెడుతున్నట్లు వొడాఫోన్ ఐడియా (విఐ) తెలిపింది. రాష్ట్రంలోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 4,000 పైచిలుకు సైట్లలో ఎల్‌టిఇ 2500 ఎంహెచ్‌జడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్‌జడ్ నుంచి 20 ఎంహెచ్‌జడ్‌కు అప్‌గ్రేడ్ చేసినట్లు విఐ తెలుగు రాష్ట్రాల బిజినెస్ హెడ్ ఆనంద్ డానీ తెలిపారు.

రన్ ఆఫ్ కచ్ లో తన నైపుణ్యం నిరూపించిన ద ఇంటిలిజెంట్ సీయూవీ, ఎంజి విండ్సర్

నవతెలంగాణ-హైదరాబాద్: జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ భారతదేశంలో రాబోతున్న వాహనం- ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (CUV) గుజరాత్ లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్ లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించింది. భారతదేశపు మొదటి CUV-ఎంజి విండ్సర్ తన నైపుణ్యాన్ని నిరూపించింది మరియు ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్ లోని 44oCకి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్టతను వెల్లడించింది.

శిఖం భూములపై 'రియల్' కన్ను

బఫర్‌జోన్‌లో బంగ్లాలు..

- కేసరి సముద్రంలో నిర్మించిన 33 ఇండ్ల గుర్తింపు
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 64 ఆక్రమణలు
- కోర్టు ఆదేశాలు బేఖాతర్
- హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణకు డిమాండ్స్

శిఖం భూములపై కన్నేసిన రియల్ మాఫియా చేయని ఆగడాలంటూ లేవు. ముందుగా కొంత స్థలం కొనుగోలు చేశాక.. క్రమంగా మొత్తం కుంట/చెరువునే మాయం చేస్తున్నారు. మొదట బఫర్‌జోన్ సమీపంలో 500 గజాల జాగాను కొనుగోలు చేస్తారు.. ఆ తర్వాత చెరువులో నీరు నిల్వకుండా తూమును రాత్రిపూట మరోకంట పడకుండా జేసీబీలతో ధ్వంసం చేస్తారు.. చెరువులో నీరు నిల్వకుండా చేసి శిఖం భూమి మొత్తాన్ని ప్లాట్లుగా మార్చుతారు.. మొదట కొనుగోలు చేసిన సర్వే నంబరుకు బై నంబరు వేసి భూములను అమ్మేసి సొమ్ము చేసుకుంటారు. ఇలా చేసిన ప్లాట్ల నిర్మించినవే నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం బఫర్‌జోన్‌లో 33 ఇండ్లు. మహబూబ్‌నగర్ పెద్ద చెరువుల కబ్జా చేసి 64, వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్ల చెరువులో 50 ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాలు, బంగ్లాలు, ఆవాసాలు, బేకరీలు, పాఠశాలలు నిర్మించారు. హైడ్రా ద్వారా హైదరాబాద్‌లో జరుగుతున్న కూల్చివేతల మాదిరిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేస్తే వేలాది ఎకరాల శిఖం భూములు అన్యాక్రాంతం నుంచి బయటపడతాయని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి డిమాండ్లు ప్రభుత్వానికి వస్తున్నాయి. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ చెరువు శిఖం 2800 ఎకరాలు ఉంటుంది. స్థిరీకరించని ఆయకట్టు 5వేల ఎకరాలు. సుమారు 3వేల మంది రైతులు భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు. తాడూరు, మల్కాపూర్, ఎండబెట్ల, పుల్జాల, తాళ్లపల్లి, నడిగడ్డ, కార్వంగ, జమిస్తాపూర్, గగ్గలపల్లి గ్రామాల్లో ఈ సాగు భూములున్నాయి. చెరువు స్థలం ఆక్రమణకు గురవడం వల్ల నీరు నిల్వ ఉండటం లేదు. దాంతో ఆయకట్టు సాగుకు నీరందడం లేదు. కేసరి సముద్రంలో శిఖం భూముల్లో 33 ఆవాసాలు నిర్మించుకున్నట్టు అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. ఇందులో ప్రధానంగా ఎండబెట్ల గ్రామ సమీపాన బఫర్‌జోన్‌లో విల్లాను నిర్మించారు.. దీనికి రూ.50 కోట్లకు పైగానే ఖర్చు చేశారు. ఇక్కడ స్విమింగ్‌పూల్, పార్కింగ్‌తో పాటు రహస్య కార్యక్రమాలు సైతం జరుగుతున్నాయనే విమర్శలున్నాయి. వర్షాకాలంలో విల్లా చుట్టూ నీరు చేరుతుంది. అయితే, నీరు విల్లా సమీపానికి రాకుండా ఇనుప రాడ్లతో చుట్టూ సిమెంటు ప్రహరీ నిర్మించుకున్నారు. వరద ఎంత వచ్చినా.. ఇంటి వరకు చేరకుండా మట్టిపోశారు. దాంతోపాటు అలుగు తగ్గిస్తే శాశ్వతంగా నీటి సమస్య ఉండదని రాత్రిపూట జేసీబీలతో ఉయ్యాలవాడ దగ్గర ఉన్న అలుగును ధ్వంసం చేశారు. ఇలా ఎకరాల కొద్దీ శిఖం భూములను ఆక్రమించుకోవడం వల్ల చెరువులో నీరు నిల్వకుండా బయటికి పారి డిండిలో కలుస్తోంది. కేసరి సముద్రంలోని నిర్మాణాలపై కొందరు గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలను మొత్తం కూల్చాలని ట్రిబ్యునల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే, నిర్మాణాల కూల్చివేతను ఆపడానికి కొందరు రియల్ వ్యాపారులు సామాన్య ప్రజానీకం చేత హైకోర్టులో కేసు వేయించారు. ఆక్రమణల వెనక మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందన్న ఆరోపణలున్నాయి.

మహబూబ్‌నగర్ పెద్దచెరువు 96 ఎకరాల శిఖం ఉండగా.. ఇప్పుడు 50 ఎకరాలకు కుంచించుకపోయింది. నీరు బయటకు వెళ్లే కాల్వలు, అలుగులు పారే తూములు కబ్జాకు గురయ్యాయి. ఈ కారణంగా భారీ వర్షాలు వస్తే పట్టణానికి మునక తప్పదు. నెక్లెస్ పేరుతో మరో కట్ట నిర్మాణం చేయడంతో చెరువు విస్తీర్ణం మరింత తగ్గిపోయింది. ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా అధికారులు హడావుడి చేసి నివేదికల పేరిట కాలయాపన చేస్తున్నారు. సర్వే నెంబరు 67లో ఉన్న చెరువు నేడు క్రమంగా కనుమరుగు అవుతోంది. చెరువు నుంచి వరద వచ్చి సమీపంలోని ఇండ్లను ముంచెత్తుతోంది. బఫర్‌జోన్‌లో 64 అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు అధికారులు నివేదికలు ఇచ్చినా.. మున్సిపల్ అధికారులు కూల్చేయాలంటున్నా.. పైఅధికారుల నుంచి స్పందన రావడం లేదన్న విమర్శలున్నాయి. కొందరు పెద్ద రియల్ మాఫియాకు చెందిన వారు బడానాయకుల చుట్టూ తిరుగుతూ నిర్మాణాలను కాపాడుకుంటున్నారు. ఇటీవల సుందరీకరణ పేరుతో ఆక్రమణలు సక్రమం చేసుకుంటున్నారు. ఇప్పటికీ కొందరు మట్టి, ఇసుక, సిమెంటుతో పాటు ఇండ్లను కూల్చిన మన్ను తెచ్చి చెరువులో పోసి ప్లాట్లుగా మార్చుకుంటున్నారు. ఇదంతా చూస్తూ అధికారులు నోరు మెదపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు శిఖం భూములను కాపాడాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

ఆక్రమణదారులను నియంత్రించాలి

మహబూబ్‌నగర్ పెద్దచెరువు నామ రూపాలు లేకుండా పోయింది. పెద్దచెరువును ట్యాంకుబండ్ చేయడం మంచిదే అయినా.. ఆక్రమణలపై దృష్టి పెట్టలేదు. ఒకవైపు సుందరీకరణ పనులు జరుగుతుండగానే.. మరో వైపు ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రకృతి విపత్తులకు కారణమవుతున్న అక్రమ కట్టడాలను కూల్చేయాలి. ముఖ్యంగా రియల్ మాఫియా అక్రమాలను కట్టడి చేయడం ద్వారానే ప్రకృతి వైపరీత్యాలను అరికట్టవచ్చు.

ఎ. రాములు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలపై

రష్యా క్షిపణి దాడులు



మాస్కో : రష్యా సరిహద్దుల్లో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన మాస్కో ఎదురు దాడికి దిగింది. సోమవారం ఉక్రెయిన్ గ్రిడ్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులను ఉధృతం చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో సహా డ్నిప్రో, క్రోపివ్నిట్స్కీ, విన్నిట్సియా, క్రివీ రిహ్, ఖార్కివ్ వంటి నగరాలపై దాడులను రష్యా కొనసాగించింది. ఉక్రెయిన్‌కు చెందిన కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై దాడిని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. కచ్చితమైన, దీర్ఘ శ్రేణి ఆయుధాలతో ఈ దాడిని ప్రారంభించినట్లు తెలిపింది. నిర్దేశించిన అన్ని లక్ష్యాలను చేధించినట్లు తెలిపింది. గత 24 గంటల్లో రెండు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ స్టేషన్లు, నాలుగు ఫీల్డ్ మందుగుండు డిపోలు ధ్వంసమైనట్లు తెలిపింది. అలాగే, గత కొన్ని రోజులుగా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 90 మంది సైనికులు మృతి చెందినట్లు తెలిపింది. ఉక్రెయిన్‌కు చెందిన పలు సైనిక బృందాలపై ఈ దాడులు నిర్వహించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు 100 క్షిపణులు, 100 డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు జెలెన్స్కీ తెలిపారు. తాజా ఘర్షణల్లో రష్యా చేసిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా తెలిపారు. అలాగే ఈ దాడి వలన ఉక్రెయిన్ ఇంధన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ప్రస్తుతం సౌకర్యాలను పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు.

కాలుష్యపు కోరల్లో నగరాలు

- 2030 నాటికి 76 భారతీయ నగరాల్లో భారీగా వాయు కాలుష్యం..
- సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ అధ్యయనం

న్యూయార్క్ : దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) కీలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40శాతం తగ్గించగలవని రెండున్నరేండ్ల పాటు నిర్వహించి అధ్యయనంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పీఎం 10, పీఎం 2.5, ఎస్‌ఓ2, ఎన్‌ఓ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించారు.

పేదలను ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దు

నవతెలంగాణ - హైదరాబాద్

వరంగల్ దేశాయిపేటలోని 13వ డివిజన్‌లో బీపీఎల్ పథకం కింద పేదలకు ఇచ్చిన పట్టా భూముల్లో కట్టిన ఇండ్లను ఖాళీ చేయించరాదని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైకోర్టు ఆదేశించింది. చట్ట ప్రకారం ఆ స్థలాల విషయంలో నిర్ణయం తీసుకునే వరకు పేదలను వారి ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ వినోద్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం 2007-2023 మధ్యకాలంలో పేదలకు పట్టాలు ఇస్తే అందులో ఇండ్లు కట్టుకున్నారనీ, ఇప్పుడు అవి చెరువుల శిఖం భూమిలో ఉన్నాయనో, బఫర్ జోన్‌లో ఉన్నాయనో, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయనో చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు. ఒకరు పట్టాలు ఇవ్వడం, మరొక శాఖ కూల్చివేస్తామనడం సముచితంగా లేదన్నారు. బీపీఎల్ పథకం కింద రెవెన్యూ అధికారులు 2007-2023 మధ్య కాలంలో పేదలకు 30 నుంచి 60 గజాల జాగాలకు పట్టాలిచ్చారని పిటిషనర్ల తరఫున వాదన వినిపించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ అంశాలపై సర్వే కూడా లేకుండా తమకు నోటీసులు ఇచ్చారన్నారు. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు.

ఇదే తరహాలో వరంగల్ కార్పొరేషన్‌లోని చిన్నవాడపల్లి నిర్మాణాలపై ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పెద్ద సంఖ్యలో దాఖలైన పిటిషన్లను మరో న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయంటూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జులై 25న ఇచ్చిన నోటీసులను పలువురు సవాలు చేశారు. పిటిషనర్లు ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారనీ, ఇప్పుడు అధికారులు వచ్చి ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నాయని చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం అన్యాయమని పిటిషనర్ల వాదన. వాదనలను విన్న తర్వాత న్యాయమూర్తి, పేదల గుడిసెలను కూల్చరాదని వరంగల్ కార్పొరేషన్‌ను ఆదేశించారు. చిన్న వడ్డేపల్లి చెరువు శిఖం పరిధిలో పిటిషనర్లు ఉన్నారని భావిస్తే వారికి చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాళ్ల వాదనలు వినాలనీ, ఆపై చర్యలు చట్ట నిబంధనలకు లోబడి ఉండాలని కార్పొరేషన్‌కు ఆదేశించారు. విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించారు.

దళితులను ఆలయంలోకి రానివ్వని బీసీ కులస్తులు

- శివారు వెంకటాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి..
- గ్రామాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐ
- తమకు న్యాయం చేయాలని పోలీసులతో బాధితుల మొర



నవతెలంగాణ-మర్కుక్

కాలం మారుతోంది.. అభివృద్ధిలో దేశం ముందుకు సాగుతోంది.. అయినా దళితుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కొన్ని చోట్ల దళితుల ఆలయ ప్రవేశాలను అడ్డుకుంటున్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘిస్తూ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి ఘటనే సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దుర్గమ్మకు, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు దళితులు ఆలయానికి వచ్చారు. వారిని ఆలయంలోకి వెళ్లనివ్వ కుండా బీసీ కులస్తులు అడ్డుకున్నారు.

శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ గుడిని నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలోని దళితులు దుర్గమ్మకు బోనాలు సమర్పించేందుకు రాగా, కొంత మంది బీసీ కులస్తులు అడ్డుకున్నారు. దుర్గమ్మ బోనాలు తీయొద్దని,గుళ్ళోకి ప్రవేశం లేదని రావొద్దని అన్నారు. దాంతో వారు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ సోమవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని కులస్తుల ప్రజలు సమన్వయంతో ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామ దేవతలకు కులాలతో సంబంధం లేకుండా అందరూ బోనాలు తీయొచ్చని, ఎవరైనా అడ్డుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, అందరూ శాంతియుతంగా, అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. గ్రామస్తులకు మంగళవారం మరోసారి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు.. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

నేడు కోటగుళ్లలో గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను నేడు (మంగళవారం) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించనున్నారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్‌రావు ఆధ్వర్యంలో చిట్యాల సీఐ డి. మల్లేష్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కోటగుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గవర్నర్ కోటగుళ్ల పర్యటన సందర్భంగా ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 10మంది ఎస్ఐలతో సుమారు 150మంది సివిల్ స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ఇతర వాహనాలను నిలిపివేయడం జరుగుతుందని గవర్నర్ పర్యటన ప్రొటోకాల్ ప్రకారం కొనసాగుతుందని గర్భాలయంలోకి ఎవరికీ అనుమతి ఉండదని, మీడియాకు అనుమతి లేదని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కోటగుళ్లలో పారిశుధ్య పనులు 3 రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డీఎల్‌పీఓ వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్, కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్, ఏపీవో రాజు, టీఏలు నవ్య, రాజశ్రీ శ్రావణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, చెన్నూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రష్యా దాడులతో ఉక్రెయిన్ అంతటా బ్లాక్‌అవుట్

మాస్కో : ఫక్రెయిన్ అంతటా పారిశ్రామిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున దీర్ఘ-శ్రేణి రష్యా వైమానిక దాడి ప్రారంభించింది. ప్రతిస్పందనగా రష్యాపై దాడులు కొనసాగిస్తానని కీవ్ ప్రతిజ్ఞ చేసింది. ఉక్రేనియన్ వైమానిక రక్షణ దళాల ప్రకారం, వివిధ రకాల డ్రోన్లు, క్షిపణులతో దాడి సోమవారం తెల్లవారుజామున ప్రారంభించబడింది. రష్యా సైన్యం ఆ రోజు తర్వాత ఆపరేషన్‌ను ధృవీకరించింది. ఇది అన్ని ఉద్దేశించిన లక్ష్యాలను ఛేదించిందని నివేదించింది. రష్యా దేశవ్యాప్తంగా ఉన్న క్లిష్టమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటోంది. జాపోరోజీ ప్రాంతంలోని కీవ్-నియంత్రిత భాగాన్ని నిర్వహించే ఇవాన్ ఫెడోరోవ్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నాడు. అత్యవసర షట్‌డౌన్‌ల కారణంగా బ్లాక్‌అవుట్‌లు సాధ్యమే. కీవ్‌లో మేయర్ విటాలి క్లిట్‌ష్కో ఉక్రేనియన్ రాజధానిలో విద్యుత్ సరఫరాకు అంతరాయాల గురించి, జాతీయ గ్రిడ్‌తో ఉన్న సమస్యల గురించి ప్రకటించాడు. ఇంధన మంత్రి జర్మన్ గలుష్చెంకో పరిస్థితిని కష్టతరమైనదిగా వర్ణించాడు.

గ్రిడ్ ఆపరేటర్ దానిని ఎదుర్కోవటానికి అత్యవసర బ్లాక్‌అవుట్లను అనివార్యం చేసిందని ధృవీకరించాడు. ఇంతలో, ప్రధాన మంత్రి డెనిస్ ష్మిగల్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌లోని 15 ప్రాంతాలను రష్యా దాడులు ప్రభావితం చేశాయని, రష్యా లోపల లోతైన దాడులకు కీవ్ తమ ఆయుధాలను ఉపయోగించటానికి అనుమతి ఇవ్వాల్సిందిగా పాశ్చాత్య ఆయుధ దాతలను కోరాడు. రష్యా చమురు శుద్ధి కర్మాగారాలు, నిల్వ డిపోలకు వ్యతిరేకంగా డ్రోన్ దాడులకు కీవ్ చేసిన ప్రచారానికి ప్రతిస్పందిస్తూ వసంతకాలంలో మాస్కో ఉక్రేనియన్ పవర్ ప్లాంట్లపై దాడి చేయడం ప్రారంభించింది. ఉక్రేనియన్ ఆయుధ ఉత్పత్తిని, ఫ్రంట్‌లైన్‌లో కొత్త దళాలను మోహరించే సామర్థ్యాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. సోమవారం విజయవంతమైన హిట్‌లను ఉక్రేనియన్ అధికారులు ధృవీకరించారు. లుట్స్క్ మేయర్ అయిన ఇగోర్ పోలిష్‌చుక్, మౌలిక సదుపాయాల లక్ష్యానికి నష్టాన్నినివేదించాడు. పోల్టావా రీజియన్ అధిపతి ఫిలిప్ ప్రోనిన్ కూడా విద్యుత్ సరఫరాలో అత్యవసర అంతరాయాన్ని ధృవీకరించాడు. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ చీఫ్-ఆఫ్-స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరించాడు. ఆదివారం రాత్రి కీవ్ రష్యాలోని సరాటోవ్, ఎంగెల్స్ నగరాలపై సుదూర దాడులను ప్రారంభించింది. యారోస్లావల్ ప్రాంతంలో చమురు శుద్ధి కర్మాగారానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న ఉక్రేనియన్ డ్రోన్ కూడా అడ్డగించబడిందని గవర్నర్ మిఖాయిల్ యెవ్రేవ్ చెప్పాడు. ఉక్రేనియన్ డ్రోన్‌లు దేశంలోని వివిధ ప్రాంతాలలో 20కి పైగా అడ్డగించబడ్డాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఉదయం ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో, ఉక్రెయిన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున సరిహద్దు చొరబాట్లను ప్రారంభించింది. ఆ చొరబాటు సమర్థవంతంగా నిలిపివేయబడిందని మాస్కోలోని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. కీవ్ దళాలు ఇప్పటికీ ఈ ప్రాంతంలో భూభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ వారంతటా భారీ ప్రాణనష్టాన్ని ఎదుర్కొంటున్నారు.



రికార్డు స్థాయిలో 9.31 మిలియన్ సందర్శకులను స్వాగతించిన దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్: దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం (డీఈటీ) ప్రచురించిన డేటా ప్రకారం, జనవరి నుండి జూన్ 2024 వరకు 9.31 మిలియన్ల మంది అంతర్జాతీయ సందర్శకులను దుబాయ్ స్వాగతించింది. 2023 మొదటి అర్ధభాగంలో వచ్చిన 8.55 మిలియన్ల పర్యాటకుల కంటే ఇది 9శాతం ఎక్కువ. 2023లో దుబాయ్ ను మొత్తం మీద 17.15 మిలియన్ల అంతర్జాతీయ యాత్రికులు సందర్శించారు. 2024లో అంతకు మించిన సంఖ్యలో సందర్శకులు రానున్నారని అంచనా. ఈసందర్భంగా దుబాయ్ కార్పోరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (డీసీటీసీఎం) సీఈఓ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ... వినూత్నమైన, విలక్షణమైన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అనుభవాలు, ఆకర్షణలతో మరింత ఉన్నత ప్రమాణాలను అభివృద్ధి చేయటం ద్వారా దుబాయ్ పర్యాటకులను ఆకర్షించటంలో ముందంజలో ఉందన్నారు. దుబాయ్ తప్పనిసరిగా సందర్శించాల్సిన గమ్యస్థానంగా నిలపడానికి ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

రెండు ఆవిష్కరణలు ప్రకటించిన బంధన్ బ్యాంక్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంధన్ బ్యాంక్ మహిళల కోసం అవని పేరిట ప్రత్యేక సేవింగ్స్ ఖాతాను ఆవిష్కరించింది. అలాగే ఎంటర్ ప్రైజ్వ్యాప్తంగా వినూత్న మైన బంధన్ బ్యాంక్ డిలైట్స్ లాయల్టీ ప్రోగ్రాంను కూడా బ్యాంకు ఆవిష్కరించింది. ఈ ప్రోగ్రాం కింద కస్టమర్లు, డిలైట్ పాయింట్స్ పేరిట రివార్డ్ పాయింట్లను పొందవచ్చు. అలా పోగుపడిన డిలైట్ పాయింట్లను తమ కొనుగోళ్ల కోసం ఉపయోగించుకోవచ్చు. ప్రత్యేక ఆఫర్లను కూడా ఆస్వాదించవచ్చు. ఈసందర్భంగా బంధన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మధ్యంతర) రతన్ కేశ్ మాట్లాడుతూ.... బంధన్ బ్యాంక్ ఒక యూనివర్సల్ బ్యాంక్గా మారి తొమ్మిదేళ్లవు తోందన్నారు. ఈ వ్యవధిలో వివిధ వర్గాల కస్టమర్ల అవసరాలను తీర్చేలా తమ ప్రోడ కుల శ్రేణిని పటిష్టపర్చుకున్నామన్నారు.